

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 27 నవంబర్ 2025 - పేజీలు 11


**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమాలు జిల్లాలోని 209 రైతు సేవా కేంద్రాల పరిధిలో బుధవారం కొనసాగాయి. జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి పొన్నూరు మండలంలోని మాచవరం రైతు సేవా కేంద్రంలో జరిగిన రైతన్న సేవలో.. మన మంచి ప్రభుత్వం కార్యక్రమం పాల్గొన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పంచ సూత్రాల గురించి వివరించారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ ఉద్యాన, పశుసంవర్ధక శాఖ అధికారులతో పాటు ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు వివిధ గ్రామాల్లో పాల్గొని రైతు కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం అందించిన లబ్దిని వివరించారు. తక్కువ పెట్టుబడితో అదిక ఆదాయం సాధించేందుకు చేపట్టాల్సిన సాగు యాజమాన్య పద్ధతులు, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంట ఉత్పత్తులు సాగుపై రైతులకు సలహాలు సూచనలు అందించారు.

## జిల్లాలోని 209 రైతు సేవా కేంద్రాలలో

# రైతన్న సేవలో..!

- 2025-26 ఆర్థిక సంవత్సరంకు ఆగస్ట్ 2 నుండి మొదటి విడత పంపిణీ
- 106059 రైతు కుటుంబాలకు రూ.70.20 కోట్లు ఆర్థిక సహాయం
- జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి



జిల్లాలో అన్నదాత సుఖీభవ ద్వారా 106059 రైతు కుటుంబాలకు లబ్ధి..

ప్రభుత్వం "సూపర్ సిక్స్" కార్యక్రమం లో భాగంగా "అన్నదాతసుఖీభవ-పి.యం. కిసాన్ పథకం" ద్వారా ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం ప్రకటించింది. అర్హత కలిగిన రైతు కుటుంబాలకు, మూడు విడతల్లో రూ.20,000 (రాష్ట్ర ప్రభుత్వంనుండి రూ. 14,000, జీఓ ఐ నుండి పి.యం. కిసాన్ ద్వారా రూ. 6000) ఆర్థిక సహాయం అందించబడు తోంది. ఖరీఫ్ పంటకాలంలో మొదటి విడత రూ.7000, (అన్నదాత సుఖీభవ నుండి రూ.5000, పి.యం. కిసాన్ నుండిరూ 2000) రబీ పంటకాలంలో రెండవ విడత రూ.7000, (అన్నదాత సుఖీభవ నుండి రూ 5000/- పి.యం. కిసాన్ నుండిరూ 2000) వేసవి పంటకాలంలో మూడవ విడత రూ.6000/- (అన్నదాత సుఖీభవ నుండిరూ 4000, పి.యం. కిసాన్ నుండి రూ 2000) పారదర్శకతతో పథకం అమలు చేయడం కోసం "అన్నదాత సుఖీభవ" పోర్టల్ రూపాయిందించడం జరిగింది. పోర్టల్ లో వెబ్ల్యాండ్ సాగుదారుల డేటా ఆదారంగా లబ్దిదారుల ఆన్లైన్ ధృవీకరణ చేయబడుతుంది. జిల్లాలో ఆగస్ట్ 2 తేది 2025-26 ఆర్థిక సంవత్సరంకు మొదటి విడతగా 106059 రైతు కుటుంబాలకు రూ.70.20 కోట్లు ఆర్థిక సహాయం

2 లో

## డిసెంబర్ 15 నాటికి

# విద్యాజ్యోతి మెటీరియల్

**గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు డిసెంబర్ 15 నాటికి విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హేనీ క్రిస్టినా తెలిపారు. బుధవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజాపరిషత్ స్థాయి సంఘం సమావేశాలు జరిగాయి. మొదటి స్థాయి

మిగతా 2 లో..

## నిరుద్యోగ సమస్యను

# రూపుమాపడానికే ఉద్యోగ మేళా

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశముల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి కృషి చేస్తున్నది. దీనిలో భాగముగా నిరుద్యోగ యువతకు వారికి ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా నైపుణ్య అభివృద్ధి

మిగతా 2 లో..

## రాజ్యాంగం మన

# ప్రజాస్వామ్యానికి పునాది

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాజ్యాంగం మన ప్రజాస్వామ్యానికి పునాది అని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి తెలిపారు. సంవిధాన్ దివస్-రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీ విజేతలైన విద్యార్థులకు బుధవారం సాయంత్రం కలెక్టరేట్లో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక

మిగతా 2 లో..

## మహిళాభ్యుదయానికి

# పునాది వేసిన రాజ్యాంగం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం భారతీయ మహిళలకు రక్షణ కల్పిస్తూ వారి అభ్యున్నతికి పునాది వేసిందని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. గుంటూరులోని ప్రభుత్వ మహిళ కళాశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 76వ జాతీయ రాజ్యాంగ దినోత్సవ సభకు ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా౹౹ వి.ఆర్. జోత్స్న కుమారి అధ్యక్షత వహించారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ 1951 లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా మహిళలు, దళితులు, గిరిజనులు, వికలాంగులు, బలహీన వర్గాల వారికి రక్షణ కల్పించడం ద్వారా కోట్లాదిమంది నిస్సహాయులకు ఆదరణ లభించిందన్నారు. దేశభక్తి అంటే ముస్లిం లను ముస్లిం దేశాలను విమర్శించడం కాదని, దేశంలో ఉన్న భారతీయులందరినీ కుల, మత, లింగ భేదాలకు అతీతంగా సమదృష్టితో చూస్తూ వారి అభివృద్ధి కోసం కృషి చేయడమేనని మన రాజ్యాంగం స్పష్ట పరిచిందని వివరించారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ భారత రాజ్యాంగం సజీవ పత్రం అని, భారత సమాజంలో మార్పులకు అనుగుణంగా 105 సార్లు రాజ్యాంగ సవరణలు జరిగి సమున్నాతంగా నిలిచిందన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి కె. సతీష్ రాజ్యాంగ పీఠికను విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించారు. 76వ జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలలో

2 లో




## యాప్‌లతో రైతుల్ని

# ముంచుతున్న కూటమి ప్రభుత్వం

-పత్తి అమ్మాలంటే ఆన్‌లైన్‌లో బుక్ చేయటం రైతులకు సాధ్యమేనా!

-ప్రభుత్వంపై వైసిపి నాయకుల ధ్వజం



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో రైతులు అల్లాడుతు న్నారని, అడ్డగోలు నిబంధనలతో పండించిన పంట అమ్ముకోలేక దిక్కు తోచని స్థితిలో ఉన్నారని దాచేపల్లి మాజీ జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్ కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బుధవారం దాచేపల్లి నారాయణపు రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రైతుల వద్ద పత్తి కొనుగోలు కు పలు నిబంధనలు విధించడంతో ప్రభుత్వంపై వైసిపి నాయకులు విమర్శలు గుప్పించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి అమ్మలాంటే యాప్ లో బుక్ చేసుకోవాలన్న అడ్డుగోలు నిబంధనలతో రైతులకు ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారన్నారు .కాసా కిసాన్ యాప్ లో పత్తి అమ్మదలుచుకున్న రైతులు తమ పేర్లను ముందుగా యాప్ లో నమోదు చేసుకోవాలని,ఆ యాప్ ఓపెన్ అయినప్పుడు మాత్రమే రైతులు తమ పంట వివరాలు నమోదు చేయాలని, రైతు నమాదు చేసిన వివరాలు యాప్ లో నమోదు అయినట్లు చూపిస్తేనే రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాలకు వెళ్లాలని చెబుతున్నారని,ఆ యాప్ ఎప్పుడు ఓపెన్ అవుతుందో ఎదురుచూడటమే రైతులకు సరిపోతుందని,ఇక తాను పండించిన పంట రైతు ఎప్పటికీ అమ్ముకోవాలని ప్రకాష్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే,ఎంపీ ఈ విషయం పై దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని, లేదంటే రైతులు తీవ్రంగా నష్టపోతరన్నారు.యాప్ లో వివరాలు నమోదు చేసుకునే పరిస్థితి లో మన రైతులు ఉన్నారా.. లేదా అని ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ప్రభుత్వం ఈ చెత్త విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే రైతులు ఖచ్చితంగా ఆందోళన కు దిగుతారని ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు.గత మా ప్రభుత్వం లో రైతు భరోసా కేంద్రాల

2 లో

# నరసరావుపేట కలెక్టరేట్లో విద్యార్థులతో మాక్ అసెంబ్లీ




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా నరసరావుపేట లోని స్థానిక కలెక్టరేట్లో మాక్ అసెంబ్లీ నిర్వహణ జరిగింది. నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులను మా అసెంబ్లీలో పాల్గొనటానికి ప్రభుత్వం అవకాశం కలిగించింది. డిఈఓ ఆదేశాల మేరకు విద్యార్థులను కలెక్టరేట్ ఆహ్వానించి రిసోర్స్ పర్సన్స్ ద్వారా తర్ఫీదు ఇప్పించి రాజ్యాంగ నిర్మాణం రాజ్యాంగ పీఠిక, మాక్ అసెంబ్లీ నిర్వహణ హక్కులు, బాధ్యతలు పలు అంశాలపై అవగాహన కలిగించడం జరిగింది. పల్నాడు డిఇఓ చంద్రకళ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే,డి.ఆర్.ఓ. మురళి, డిప్యూటీ డిఈఓ. సుభాని . ఏ.యమ్ . ఓ.పూర్ణ రిసోర్స్ పర్సన్స్ షేక్ అయేషా సుల్తానా ,రమాదేవి కవిత లక్ష్మీ , కృపాకర్ , లక్ష్మీప్రసన్న, నాగేశ్వరావు , నిర్వహించారు. సంవిధాన్ దివస్ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ సూరజ్ . కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధ్వర్యంలో విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లిని తిలకించిన ఇన్చార్జ్ కలెక్టర్ సూరజ్ అనంతరం రాజ్యాంగ నిర్మాత డా .బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. మాక్ అసెంబ్లీ ప్రధాన పాత్రలు అసెంబ్లీని తలపించేలా ఆద్యంతం అద్భుతంగా ప్రదర్శించారు.

1. గవర్నర్‌బిపి శృతి జడ్పీహెచ్‌ఎస్ గణపవరం
2. స్పీకర్‌బిఎస్ ప్రభావతి ఏపీ మోడల్ స్కూల్ కోసూరు
3. ముఖ్యమంత్రి వి.బాబు ఏపీ ఎస్ ఆర్ డబ్ల్యు ఎస్ గురజాల
4. ఉప ముఖ్య మంత్రి డీ. జయదీప్ ఏపీ మోడల్ స్కూల్ దుర్గి
5. హెూమ్ మంత్రి పి ప్రసన్న జడ్పీ హై స్కూల్ గణపవరం
6. ఐటీ అండ్ హెచ్‌ఆర్డి మినిస్టర్ బిఎస్ రాకేష్ జడ్పీ హైస్కూల్ ఓబులేసునపల్లె
7. టూరిజం మంత్రి బిఏ జాహ్నవి జడ్పీ హైస్కూల్ నడిగడ్డ
8. అగ్రికల్చర్ మినిస్టర్‌బికే శాంతి జడ్.పి.హెచ్.ఎస్ ఎడ్లపాడు
9. అపోజిషన్ లీడర్‌బిషేక్ నశ్రీన్ జడ్పీహెచ్‌ఎస్ పెదకూరపాడు
10. అపోజిషన్ ఎమ్మెల్యేబిషేక్ బషీరున్నిసా జడ్పీ హైస్కూల్ మాచవరం
11. అపోజిషన్ ఎమ్మెల్యేబిబి.తేజ జడ్పీ హై స్కూల్ నడిగడ్డ
12. అపోజిషన్ ఎమ్మెల్యేబిటీ. సాయి కృష్ణ జడ్పీ హైస్కూల్ జగ్గాపురం
13. రూలింగ్ పార్టీ ఎమ్మెల్యే బియన్ .భార్గవ్ హరి జెడ్పీ హై స్కూల్ గోనేపూడి

## నవులూరు పుట్టతోటలో షష్టి పూజలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నవులూరు శ్రీ నాగేంద్రస్వామి వారి పుట్ట తోటలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం శ్రీ నాగేంద్రస్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కాసు రామకృష్ణారెడ్డి, శ్రీమతి రత్నకుమారి దంపతులు పర్యవేక్షించారు.

## ముగిసిన సెంటినరీ బాప్టిస్ట్ చర్చి శతాబ్ది వేడుకలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక ఐతనగర్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి శతాబ్ది వేడుకలు బుధవారం ఘనంగా ముగిసాయి. ఈ వేడుకలలో శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మహిళా కమిషన్ చైర్పర్సన్ నన్నపనేని రాజకుమారి, మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్, పలువురు నాయకులు ముఖ్యఅతిథిలు గా పాల్గొని ప్రతిష్టారాదనను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు దైవ సేవకులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించార బిషప్ సుధీర్ కుమార్, సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి కమిటీ సభ్యులు, మున్సిపల్ వైస్ చైర్మన్ అత్తోటనాగవేణి, పలువురు ప్రముఖులు, పలువురు పాస్టర్లు ,దైవ సేవకులు, సంఘ పెద్దలు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రగడ కోటయ్య వర్ధంతి

**తెనాలి, మేజర్ న్యూస్ :** చేనేత బాంధవుడు, చేనేతల ఆశాజ్యోతి, రాజ్యసభ మాజీ సభ్యులు స్వర్గీయ ప్రగడ కోటయ్య 30వ వర్ధంతిని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక ప్రగడ కోటయ్య నగర్ లోని ప్రగడ కోటయ్య విగ్రహానికి బీసీ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెనాలి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రగడ కోటయ్య చేనేత కార్మికుల అభివృద్ధికి చేనేత వర్గాలకు ప్రభుత్వపరంగా కాలనీలు ఏర్పాటుకు ఎనలేని కృషి చేశారని అన్నారు. చేనేతల జీవన ప్రమాణాలు పెంచేందుకు నిరంతరం కృషి చేశారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకట కోటయ్య వర్ధంతి, జయంతి లను అధికారికంగా నిర్వహించాలని కోరారు. తెనాలి బండపై ఆయన విగ్రహాన్ని నెలకొల్పాలని అందుకు స్థానిక రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ చొరవ చూపాలని వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ గంజి శివభుజంగా ప్రభాకరరావు, బిట్రా శేషు, చింతిక్రింది కోటి స్వామి, దోగుపర్తి వీరభద్ర రావు,జె.శ్రీమన్నారాయణ, దివి కోటయ్య, గుర్రం ఉమామహేశ్వర రావు, సువర్ణ రాజు, పోలిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని 209 రైతు సేవా కేంద్రాలలో రైతన్న సేవలో..!

మొదటి పేజీ తరువాయి

క్రింద వారి ఖతలలోకి జమచేయడం జరిగినది. (రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.53.02 కోట్లు, కేంద్రప్రభుత్వం నుండి రూ.17.18 కోట్లు) రెండవ విడతగా 19.11.2025 న అన్నదాత సుఖీభవ- పి.యం. కిసాన్ పథకం 106329 రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాలకు రూ.70.01 కోట్లు సొమ్మును (రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.53.16 కోట్లు, కేంద్ర ప్రభుత్వం నుండి రూ.16.85 కోట్లు) రైతులు ఖాతాలకు జమ చేయడం జరిగింది. దీనితో మొత్తంగా రెండు విడుతలగా ఇప్పటివరకు జిల్లాలో రూ. 140.2 కోట్ల ఆర్థిక సహాయాన్ని (రూ. 106.18 కోట్ల రాష్ట్ర, రూ. 34.03 కోట్ల కేంద్ర నిధులు) "అన్నదాత సుఖీభవ- పి.యం. కిసాన్ పథకం"క్రింద రైతాంగానికి అందించారు.

# డిసెంబర్ 15 నాటికి విద్యాజ్యోతి మెటీరియల్



మొదటి పేజీ తరువాయి

సంఘం (ప్లానింగ్, ఫైనాన్స్), నాలుగవ స్థాయి సంఘం ( విద్య, వైద్యం), ఏడవ స్థాయి సంఘ (పనులు) సమావేశాలు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హేనీ క్రిస్టినా ఆధ్యక్షతన చైర్పర్సన్ ఛాంబర్లో జరిగాయి. మొదటి, ఏడవ స్థాయి సంఘం సమావేశంలో ప్రణాళిక, ఆర్థిక, పనులు ఎజెండా అంశాల ఆమోదం కోసం మరిన్ని వివరాలు అందించాలని సభ్యులు కోరారు. నాలుగవ స్థాయి సంఘం సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హేనీ క్రిస్టినా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జడ్పీ పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు అందించే విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ సరఫరాకు ఇప్పటికే టెండర్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. మెటీరియల్ ఫైనల్ ప్రూఫింగ్ కోసం విద్యాశాఖ అధికారులకు పంపించామని, డిసెంబర్ 15 నాటికి ప్రింటింగ్ పూర్తి చేసి విద్యార్థులకు అందిస్తామన్నారు.అదేవిధంగా ఐదవ స్థాయి సంఘ (మహిళా సంక్షేమం) సమావేశం తెనాలి జడ్పిటిసి పిల్లి ఉమా ప్రణతీ అధ్యక్షతన డిప్యూటీ సీఈఓ ఛాంబర్ లో జరిగింది. ఆరవ స్థాయి సంఘ (సాంఘిక సంక్షేమం) సమావేశం జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ బత్తుల అనురాధ అధ్యక్షతన సీఈఓ ఛాంబర్ లో జరిగింది. ఎస్టీ, ఎస్సీ , బీ సీ సంక్షేమ శాఖలు, హౌసింగ్, యువజన సర్వీసులు, డీఆర్డీఏ, విభిన్న ప్రతిభావంతులు, మైనారిటీ , ఎంప్లాయిమెంట్, డ్వామా శాఖల ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో అమలు జరుగుతున్న పథకాలను అధికారులు వివరించారు. మండల గ్రామస్థాయిలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేసుకోవాలని సభ్యులు అధికారులకు సూచించారు. రెండవ స్థాయి సంఘం (గ్రామీణ అభివృద్ధి), మూడవ స్థాయి సంఘ (వ్యవసాయం) సమావేశాలు సభ్యులు కోరం లేక నిర్వహించలేదు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో వి జ్యోతి బసు, ఉమ్మడి గుంటూరు జిల్లాల అధికారులు, స్థాయి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మహిళాభ్యుదయానికి పునాది వేసిన రాజ్యాంగం

మొదటి పేజీ తరువాయి

విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా కళాశాల అధ్యాపకులు బి. లలిత బాబు, బి. క్యూరీ, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, మానవత సభ్యులు బాలకృష్ణ చౌదరి, చావా శివాజీ, చావా లక్ష్మి సామ్రాజ్యం, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి నారాయణరెడ్డి, మహిళా కళాశాల సిబ్బంది దాదాపు 300 మంది విద్యార్థినిలు పాల్గొని ప్రసంగించారు.

## యాప్‌లతో రైతుల్ని ముంచుతున్న కూటమి ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

ద్వారా రైతు, పంట వివరాలను సిబ్బంది నమోదు చేసేవారిని, రైతులు ఎప్పుడు పంట అమ్ముకోవాలంటే అప్పుడు రైతు భరోసా కేంద్రాల ద్వారా అమ్ముకునేవారని, ఇప్పుడు ఈ అడ్డగోలు నిబంధనలు ఏమిటని ఆయన ధ్వజమెత్తారు.ఇప్పటికైనా ఈ యాప్ లు తీసివేయకపోతే రైతుల ఆగ్రహం చవి చూడక తప్పదని ప్రకాష్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.విలేకరుల సమావేశం లో నగర పంచాయతీ ఛైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, ఎంపీపీ కందుల జాన్,పట్టణ, రూరల్ పార్టీ అధ్యక్షులు షేక్ టామటా సుభాని, కోట కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు మందపాటి రమేష్ రెడ్డి, షేక్ జాకీర్ హుస్సేన్‌లు పాల్గొన్నారు.



## రాజ్యాంగం మన ప్రజాస్వామ్యానికి పునాది

**– జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి**
**– సంవిధాన్ దివస్–రాజ్యాంగ దినోత్సవంపై క్విజ్ పోటీ విజేతలకు సర్టిఫికెట్లు ప్రదానం**

మొదటి పేజీ తరువాయి

సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ భిన్న మతాలు, సంస్కృతులు ఉన్న భారతదేశ ప్రజలందరినీ ఒక్కతాటి మీద నడిపించటం ఒక్క రాజ్యాంగం వల్లే సాధ్యమవుతుంది అన్నారు. ప్రతి పౌరునికి రాజ్యాంగం సమాన అవకాశాల ఇచ్చిందని, పౌరులు హక్కులతో పాటు విధులను నిర్దేశించిందని వివరించారు. రాజ్యాంగంపై విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో మాక్ అసెంబ్లీని నిర్వహించిందన్నారు. విద్యార్థి దశ నుంచి రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండటం వలన భవిష్యత్తులో రాజ్యాంగ విలువలను కాపాడవచ్చు అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలు విద్యార్థులు రాజ్యాంగంలోని అనేక అంశాలను వివరించారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన మాక్ అసెంబ్లీలో పాల్గొన్న 8 మంది జిల్లా విద్యార్థులను డిఆర్ఓ అభినందించారు. సంవిధాన్ దివస్–రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వంలో ప్రతిభ చూపిన వారికి నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఈవోలు, విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికే ఉద్యోగ మేళా

మొదటి పేజీ తరువాయి

అధికారి కొండా సంజీవరావు మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోనీ ప్రభుత్వ డిఎల్ టీసీ / ఐటిఐ కళాశాల నందు బుధవారం ఉద్యోగ మేళాను నిర్వహించినట్టు తెలిపారు. ఈ ఉద్యోగ మేళా ప్రధానంగా ఐటీఐ అర్హత కలిగిన అభ్యర్థుల కోసం నిర్వహించబడుతుంది. ట్రూజన్ సోలార్, భరణి సోలార్ సర్వీసెస్, ఏఎస్ పవర్ సిస్టమ్స్ వంటి సోలార్ ఆధారిత కంపెనీలు పాల్గొన్నాయి. ఈ జాబు డ్రైవ్ లో 183 మంది నిరుద్యోగులు హాజరవ్వగా 22 మంది ఏంపిక అయ్యారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిఎల్ టీసీ / ఐటిఐ ప్రిన్సిపాల్ బిఎస్ ఎస్ వి ప్రసాద్ ,డిప్యూటీ డైరెక్టర్ డి. నాగ వర్ధనరావు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె. సంజీవరావు, నైపుణ్యాభివృద్ధి ప్లేస్‌మెంట్ అధికారి పి. ఈశ్వర్ రావు , ఎన్. కృపానందం, డి నరేష్ పాల్గొన్నారు.



# వి.కే. ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిళ్లు స్కాలర్షిప్‌లు అందించటం అభినందనీయం

**– శాసనసభ్యులు యరపతినేని**




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వసుదైక కుటుంబం యూనివర్సల్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు. పిడుగురాళ్ల క్లస్టర్ పరిధిలోని పది ప్రభుత్వ పాఠశాలల నుండి ఎంపికైన తల్లి మాత్రమే ఉన్న విద్యార్థినులు, తల్లి తండ్రి లేని బాలబాలికలకు 51 సైకిళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ భారత దినోత్సవాన్ని పురస్కరించుకొని వికే ఫౌండేషన్ శ్రీనివాసరావు ఇటువంటి కార్యక్రమం చేయటం అభినందనీయమన్నారు. విద్యార్థి స్థాయి నుంచే బాధ్యతయుతమైన పౌరులుగా ఎదగాలని, రాజ్యాంగం గూర్చి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మనదేశంలో ఉన్న రాజ్యాంగ వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. వికే ఫౌండేషన్ వ్యవస్థాపకులు తను చదువుకున్న స్కూల్లో విద్యార్థులకు సైకిళ్లు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, స్కాలర్ షిప్ లు అందిచటం అభినందనీయమన్నారు. వసుదైక కుటుంబం, ప్రపంచమే ఒక కుటుంబం అన్న భావన దీనిని 8 వందల సంవత్సరాల క్రితమే పల్నాడులో బ్రహ్మ నాయుడు చాపకూడు సిద్ధాంతం ప్రవేశపెట్టారన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా, రాగద్వేషాలకు అతీతంగా, ఉన్నవాళ్ళు, లేని వాళ్ళు అనే తారతమ్యం లేకుండా కుటుంబ వ్యవస్థను ఏర్పాటు చేసిన మహనీయుడు బ్రహ్మనాయుడు అన్నారు. వసుదైక కుటుంబం పేరు పెట్టడంలోనే ఒక చారిత్రాత్మకమైన విషయం దాగి ఉందన్నారు. బాలికల విద్యను ప్రోత్సహించటం అంటే సమాజాన్ని బలపరచడం వీకే ఫౌండేషన్ చేస్తున్న పనులు భవిష్యత్తు తరాలకు గొప్ప దారి దీపాలని ప్రసంశించారు ప్రైవేటు సంస్థలు ఇలా ముందుకు వస్తే మన ప్రాంతంలోనే విద్యార్థుల భవిష్యత్తు మరింత మెరుగవుతుందని పేర్కొన్నారు. నీకే ఫౌండేషన్ డైరెక్టర్ జానకి రామారావు మాట్లాడుతూ పీకే ఫౌండేషన్ గత మూడు సంవత్సరాలుగా సేవలో ముందుంది అన్నారు ప్రస్తుతం నాలుగు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు గ్రాడ్యుయేషన్ చేస్తున్న 150 మంది బాలికలు ఫౌండేషన్ సహాయంతో చదువుకుంటున్నారని తెలిపారు అదేవిధంగా ఈ ఏడాది ఒక్కటే 500 సైకిళ్ళు సుమారు 25 లక్షల విలువైనవి పంపిణీ చేసినట్లు వివరించారు భవిష్యత్తులో మరింత మంది బాలికలకు దీర్ఘకాలిక విద్యా సహాయం అందించటానికి ఫౌండేషన్ కట్టుబడి ఉందన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులైన బాలికలకు అలాగే సహకరించిన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులకు వికే బృందం హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో పట్టణటీడీపీ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి , జిల్లా టీడీపీ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, వడ్డవల్లి సర్వేశ్వరరావు, విజయ సారథి,, రేళ్ళ జానకి రామారావు, సామ్రాజ్యం, హెచ్ఎం చల్లగుండ్ల శంకర్ నారాయణ, ఉపాధ్యాయులు,వికేయుఎఫ్ఎఫ్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు

**తాడికొండ మేజర్ న్యూస్:** మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు రాజ్యాంగ అవతరణ దినోత్సవం వేడుకలను మండల అభివృద్ధి అధికారిని కే.సమతా వాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని మాట్లాడుతూ స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతత్వం సమానత్వం వంటి అంశాలపై ఈ రాజ్యాంగాన్ని అంబేద్కర్ తో పాటు పలువురు మేధావులు నిర్మించి నేడు జాతికి అంకితం చేశారని, ప్రతి ఒక్క భారతీయ పౌరుడు కుల మతాలకతీతంగా ధనిక పేద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పలు కార్యాలయాల శాఖల అధికారులు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# యమహా ఎక్స్ఎస్ఆర్ బైక్ విడుదల




**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కెఎస్ఆర్ యమహా షోరూంలో గురువారం నూతన ద్విచక్ర వాహనం ఎక్స్ఎస్ఆర్ 155 సీసీ ని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మార్కెట్ లోకి విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెఎస్ఆర్ యమహా షోరూం వారు కస్టమర్లకు మంచి సర్వీస్ అందిస్తూ అదునాతన మోడల్స్ ను అందుబాటులోకి తేవటం అభినందనీయమన్నారు. షోరూమ్ అధినేత కనగాల అంకినీడు ప్రసాద్ మాట్లాడుతూ గురువారం ప్రవేశపెట్టిన ఎక్స్ఎస్ఆర్ 155 సీసీ బైక్ లిక్విడ్ కూల్ ఉంటుందని అన్నారు. ప్రత్యేకమైన యాంటీ బ్రేకింగ్ సిస్టం ఉంటుందన్నారు.

# లింగంగుంట్ల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**యడ్లపాడు (చిలకలూరిపేట), మేజర్ న్యూస్:** చిలకలూరిపేట మండలంలోని లింగం గుంట్ల ప్రాథమిక పాఠశాలను పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె ముందుగా పాఠశాలలోని హాజరు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రాంగణమంతా కలియ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతను పర్యవేక్షించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారి విద్యా ప్రమాణాలను అంచనా వేసేందుకు పలు రకాల ప్రశ్నలు అడిగారు. విద్యార్థుల ప్రతిస్పందనపై సంతృప్తి వ్యక్తం చేసిన డి ఈ ఓ చంద్రకళ అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అల్టిమేటం జారీ చేశారు. క్వాలిటీ విద్యను అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే, సంబంధిత ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. అంతేకాకుండా, మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చూపించినా సహించేది లేదని చంద్రకళ స్పష్టం చేశారు.

# కన్నుల పండుగగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి శాంతి కళ్యాణం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామం లోని రైలుపేట మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు బుధవారం శాంతి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది .ప్రతి నెల వచ్చే శ్రవణ నక్షత్రం సందర్భంగా కళ్యాణాన్ని నిర్వహిస్తున్నారు .రైలు పేటకు చెందిన చుండూరు లక్ష్మణరావు స్వప్న దంపతులు కళ్యాణాన్ని జరిపించగా అర్చకులు రామచంద్ర, సాకేత్ శర్మలు వేదమంత్రాలు నడుమ కళ్యాణాన్ని జరిపించారు .గ్రామంలోని మహిళలు, భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదం . స్వీకరించారు.

# విద్యార్థినికి అభినందన



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ బాలికోన్నత. పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న గొర్రెపాటి విష్ణుప్రియను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి అభినందించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తొమ్మిదో తరగతి చదువుతున్న విష్ణు ప్రియను గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో అధికారులు అభినందించారు. ఈ మేరకు విష్ణు ప్రియ ను బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోబాదేవి. ఉపాధ్యాయులు తోటి విద్యార్థునులు అభినందించారు.

# పిడుగురాళ్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించిన

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు**



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పిడుగురాళ్ల ప్రభుత్వ మెడికల్ కళాశాలను,వైద్యశాల నిర్మాణ పనులను పరిశీలించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్నాడులో పిడుగురాళ్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల ఒక విద్యా సంవత్సరం కోల్పోయింది. అటు పిపిపి పద్ధతిలో కాకుండా ఇటు ప్రభుత్వం ప్రారంభించకుండా డోలాయమానంలో ఉన్నది పిడుగురాళ్ల ప్రభుత్వ మెడికల్ కళాశాల అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ పై రాష్ట్ర ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత వస్తుంది, ప్రభుత్వానికి ఇది ఒక ఛాలెంజ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ మెడికల్ కళాశాలను పూర్తిచేసి వారి నిబద్ధత,నిజాయితీ నిరూపించుకోవడానికి ఇది ఒక పరీక్ష వంటిదనారు. నిర్మాణం పూర్తి చేసి రాష్ట్రానికి న్యాయంగా దక్కాల్సిన 100 సీట్లు తీసుకువస్తే వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో విద్యార్థులకు వైద్య విద్య దక్కుతుందన్నారు. పల్నాడు ప్రాంత ప్రజలకు ఈ మెడికల్ కళాశాల ఒక ప్రసాదం 800 పడకల కెపాసిటీ గల వైద్యశాలకు అన్ని సౌకర్యాలు సమకూర్చినట్లైతే ఇప్పటికీ వైద్య కళాశాల కూడా ప్రారంభమయ్యేది. పూర్తి చేయకపోవడంతో విద్యార్థులతో కళకళలాడాల్సిన కళాశాల సంవత్సర కాలంగా ఆగిపోయి ఎడారిలాగా మారిపోయింద న్నారు.గతంలో 500 మంది కార్మికులు పనిచేసేవారని ప్రస్తుతం 100-150 మంది కార్మికులు మాత్రమే పనిచేస్తున్నారు. ఈ ప్రభుత్వ మెడికల్ కళాశాల పూర్తి అయితే పల్నాడు ప్రాంత ప్రజలకు అత్యవసర, మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుందన్నారు. మెడికల్ కాలేజీని సందర్శించిన వారిలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, సిపిఎం పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు అనుముల లక్ష్మీశ్వర్ రెడ్డి ,మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దె ఉమశ్రీ , పిడుగురాళ్ల సిపిఎం నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు, భక్తులు వెంకటేశ్వర్లు, సంపత్ వెంకటకృష్ణ, మద్దిరాల నాగేశ్వరరావు, షేక్ భాష తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ పోస్టరు విడుదల




**దాచేపల్లి, మేజర్ న్యూస్:** వచ్చే నెల 5వ తేదీ నుండి ప్రారంభమయ్యే ప్రముఖ పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ మాలధారణ కార్యక్రమం పోస్టర్ ను విడుదల చేసినట్లు అమ్మవారి మాలధారణ సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు అన్నం సైదులు స్వామి బుధవారం తెలిపారు.ఈ ఏడాది శ్రీ విశ్వవసునామ సంవత్సరం బహుళ ఏకాదశి సోమవారం నాడు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ ప్రారంభమవుతుందని,41 రోజుల పాటు మాలధారణ అనంతరం జనవరి 25,2026 నాడు మాలధీక్ష ఇరుముడి కార్యక్రమం జరుగుతుందని సైదులు స్వామి తెలిపారు.కోరిన కోరికలు తీర్చే శ్రీ తిరుపతమ్మ అమ్మవారి మాలధారణ ధరించి ఆమె కృప కు పాత్రులు కావాల్సిందిగా సైదులు స్వామి కోరారు.పోస్టరు ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ జంగాల శ్రీనివాసరావు,ప్రధాన అర్చకులు మర్రిబోయిన గోపి బాబు, అమ్మవారి మాలధారణ సమితి జాతీయ అధ్యక్షులు తోక కృష్ణ గురు స్వామి, మాలధారణ సమితి సభ్యులు చీతిరాల వెంకటరమణ, కొత్త రామారావు,కేశవ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు డాక్టర్ దారా అంబేద్కర్ ఆధ్వర్యంలో గుంటూరు లాడ్జి సెంటర్ నందు ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళి అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేస్తుంది మోడీ ప్రభుత్వమని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తిగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు ఎన్డీఏ ప్రభుత్వం అందజేస్తుందని అంతేకాక డాక్టర్ అంబేద్కర్ పంచ తీర్థాలు వ్యవస్థను నాగపూర్ కేంద్రంగా ప్రారంభించి బహుళ ప్రాచుర్యానికి విశిష్టతకు పాటుబడిన ది భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు ఏసుబాబు, కత్తి మేరీ సరోజినీ కృపామని, అబ్రహం బృందం, ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ, బజరంగ్ రామకృష్ణ, పల్నాడు జిల్లా ఇన్చార్జి కొక్కెర శ్రీనివాస్ యాదవ్, జిల్లా సంయోజక్ భీమినేని చంద్రశేఖర్ మీడియా ప్యానలిస్ట్ తాడువాయి రామకృష్ణ, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, పాలపాటి రవి, పద్మనాభం నారాయణ రెడ్డి కారం శెట్టి రమేష్ కుమార్ గౌడ్ ఇంకా ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మారుమోగిన అయ్యప్ప నామస్మరణం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల గ్రామంలో బుధవారం సుబ్రహ్మణ్య స్వామి షష్టి సందర్భంగా అయ్యప్ప స్వాముల నామస్మరణతో గ్రామం మారుమోగిపోయింది. సుబ్రహ్మణ్య షష్టినీ పరిష్కరించుకొని అయ్యప్పలు, భవాని మాలదారులు , శివ స్వాములు గ్రామంలో నుదుటిపై పాలను ,తలపై పెట్టుకుని ప్రదర్శన నిర్వహించారు. రైలుపేట పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుంచి మంగళ వాయిద్యాలు నడుమ బయలుదేరి శివాలయం సెంటర్ ,జండా చెట్టు మీదుగా కొత్త లాకుల వద్దనున్న అయ్యప్ప ఆలయానికి చేరుకున్నారు .ఊరేగింపులో గ్రామంలోని మహిళలు, అడుగడుగున మాలాదారులకు పాదాలను కడిగి భక్తిని చాటుకున్నారు. తదుపరి ఆలయం కి. చేరుకుని స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

### నూతనంగా నిర్మించనున్న

## వంతెనకు శంకుస్థాపన

దుగ్గిరాల, మేజర్ న్యూస్: దుగ్గిరాల మండలం కంఠం రాజు కొండూరు నుండి నంబూరు మురుగు వంతెన వరకు నాలుగు కోట్ల ఐదు లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న రోడ్డుకి బుధవారం కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్ ,తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కే.స 0 నేని శ్రీ అనిత ,జనసేన మండల పార్టీ అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, గ్రామ నాయకులు పోసాని అప్పారావు, కొండూరు మల్లేశ్వరరావు, కొండూరు బుజ్జిబాబు ,పంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్ ,వీఆర్వో రతన్ కిషోర్ ,తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ ఆమోద దినోత్సవం



**గురజాల మేజర్ న్యూస్:** గురజాల మండల సమైక్య నందు రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగం ఆమోదం దినోత్సవ సందర్భంగా గురజాల మండల సమాఖ్య కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం భారత రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది గౌరవ ఎండిఓ ఏపిఎం,కొమ్ము రవి సీసీలు వివో ఏ లు ఓబి లు సభ్యులు హాజరవ్వడం జరిగింది మరియు జెండర్ ప్రతిజ్ఞ మరియు ర్యాలీ కార్యక్రమం జరపడం జరిగింది

## ఆటల పోటీల్లో బాలికోన్నత పాఠశాల విద్యార్థునులు




**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం దుగ్గిరాల గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థునులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థునులకు బహుమతులను అందజేశారు.

# గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉప దేవాలయాల నిర్మాణానికి శంకుస్థాపన



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామం లో ఆనాడు నాయకురాలు నాగమ్మ నిర్మించిన శ్రీ చెన్న మల్లిఖార్జున స్వామి దేవాలయం పక్కన శ్రీ గణపతి స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల ఉప దేవాలయాల నిర్మాణానికి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,గామాలపాడు సర్పంచ్ జంగా సురేష్ లు బుధవారం శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.పల్నాడు జిల్లా పిడుగురాళ్ల కు చెందిన కొత్త కాశయ్య సహకారం తో ఈ ఉపదేవాలయాల నిర్మాణం చేపడుతున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పిడుగురాళ్ల జెడ్పీటీసీ జంగా వెంకట కోటయ్య ఈ సందర్భంగా తెలిపారు.క్రీ.శ 12వ శతాబ్దం లో ప్రపంచ మొట్టమొదటి మహిళా మంత్రిణీ,పల్నాటి చరిత్ర లో వీర వనిత నాయకురాలు నాగమ్మ అప్పట్లో ఇక్కడ ఆలయం నిర్మించిందని, చారిత్రక ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా రూపుదిద్దేందుకు మాజీ ఎమ్మెల్సీ, టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి ప్రభుత్వం,దాతల సహకారంతో కృషి చేస్తున్నారని తెలిపారు.శంఖుస్థాపన కార్యక్రమం లో కమిటీ సభ్యులు కౌన్సిలర్ షేక్ షరీఫ్, బెహరా వెంకట శ్రీనివాసరావు,గద్దల వేదమణి, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## హిందూ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మశీ కళాశాలలో జాతీయ సేవాసంస్థ తరపున జొన్నలగడ్డలో వైద్య శిబిరం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి.నాగభూషణం తెలిపారు. ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రజలకు పార్మసీ ప్రాక్టీసు విద్యార్థులు బి.పి, బ్లడ్ షుగర్ లెవెల్, రెస్పిరేటరీ రేట్ పరీక్షలు నిర్వహించిన వివరాలను గుంటూరు లోని సెయింట్ జోసెఫ్ హాస్పిటల్ చేస్ట్ పిజిషియన్ డా.రాఘవరావు, విజయశ్రీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డా.పద్మిని తగిన చికిత్సా విదానాన్ని తెలియజేశారు. ఈ శిబిరానికి 90 మంది ప్రజలు హజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం కోర్డినటర్ డా.పి సీతారామయ్య ఫార్మసీ ప్రాక్టీసు హెచ్.ఒ.డి. డా.ఎన్. హేమకుమారి అధ్యాపకులు, 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి ఎస్.మధుసూదనరావు, ఈ శిబిరానికి సహకరించిన డాక్టర్ల కు, ఫార్మసీ ప్రాక్టీసు శాఖ ఉపాధ్యాయులు, విద్యార్థులకు తమ అభినందనలు తెలియచేశారు.



## జెండర్ పై విద్యార్థులకు అవగాహన

**తాడికొండ మేజర్ న్యూస్:** స్త్రీ పురుషుల మధ్య ఉన్న వ్యత్యాసాలు,స్త్రీలను ఏ విధంగా చూడాలి, వారికి ఏ విధంగా గౌరవం ఇవ్వాలి, మహిళల హక్కులు, మహిళల బాధ్యత, వంటి వాటిని చిన్నప్పటినుండే విద్యార్థులకు తెలియజేస్తే వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దవచ్చు అని డిఆర్డిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్ సాంబశివరావు అన్నారు. బుధవారం నాడు నయా చేతన్ 4.0 కార్యక్రమంలో భాగంగా తాడికొండలోని ఎస్సీఎన్ హై స్కూల్ నందు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి జెండర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే సమతా వాణి, మండల విద్యాశాఖ అధికారి టి ఇందిర, హై స్కూల్ హెడ్మాస్టర్ మరియు పలువు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెదకూరపాడులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**పెదకూరపాడు మేజర్ న్యూస్:** పెదకూరపాడు లోని కచేరి సెంటర్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పెదకూరపాడు అభివృద్ధి వేదిక (పిడిఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బెల్లంకొండ రాంగోపాల్రావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు జరిగితే అందరికీ హక్కులు లభిస్తాయన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం సామాన్యుడు సైతం ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందచ్చన్నారు.అయితే ఇటీవల కాలంలో ఎన్నికల్లో ధనం పాత్ర పెరిగిందన్నారు. దీనివల్ల ఉన్నత విద్యావంతులు నిజాయితీపరులు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారన్నారు.ఇది మంచి పరిణామం కాదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా కవి దర్శి శేషారావు,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గుత్తా వెంకటేశ్వర్లు,ఎం నరసింహారావు,ఏ సంజీవరావు,షేక్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.



# సిసిఐ కొనుగోలు నిబంధనలు సరళీకృతం చేయాల్సిందే: ప్రత్తిపాటి

**యడ్లపాడు(చిలకలూరిపేట), మేజర్ న్యూస్:** రైతులకు మేలు చేకూర్చే అంశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల్లో తప్పక మార్పు రావాలని, సీసీఐ కొనుగోళ్లలో నిబంధనల సరళీకృతంపై ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడానని, పత్తి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి అచ్చెన్నాయుడు కూడా భరోసా ఇచ్చినందున రైతులు అధైర్య పడాల్సిన పనిలేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు భరోసా ఇచ్చారు. బుధవారం మాజీమంత్రి,స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి, ఎంపీ లావు కావూరు, లింగంగుంట్ల, కోమటినేనివారిపాలెం గ్రామాల్లో నిర్వహించిన రైతన్నా... మీకోసం కార్యక్రమంలో పాల్గొని రైతులకు భూసార పరీక్షా కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లింగంగుంట్లలో నిర్వహించిన రైతుసభలో శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడారు. రైతన్నా మీకోసం కార్యక్రమానంతరం కావూరులో రూ.7 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైన్ల పనులకు, కోమటినేనివారిపాలెంలో రూ.32 లక్షలతో నిర్మించ తలపెట్టిన పంచాయతీ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు.

### నిబంధనల పేరిట రైతుల్ని ఇబ్బంది పెడితే, పాలకులు, ప్రభుత్వంపై అసంతృప్తి అధికమవుతుంది..

రైతుల ఉత్పత్తుల కొనుగోలులో సీసీఐ, మార్క్ ఫెడ్ అధికారులు ఉదారంగా వ్యవహరించాలని, నిబంధనల పేరిట రైతుల్ని ఇబ్బందిపెడితే వారిలో పాలకులు, ప్రభుత్వంపై అసంతృప్తి అధికమవుతుంద దన్నారు. ఎక్కడికక్కడ రైతుల ఇబ్బందులు, ప్రాంతాల్లోని పరిస్థితులకు అనుగుణంగా కొనుగోలు నిబంధనలు మార్చినప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని లిఫ్టుల ఆధునికీకరణకు ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని, ఆ పనులు పూర్తై, వాగుల్లో పూడికతీత చేపడితే సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా పోతుందని ప్రత్తిపాటి చెప్పారు.

### మన నాయకుడి ఆలోచనలు ఆచరిస్తేనే ఉత్తమ ఫలితాలు..

మన నాయకుడు చంద్రబాబు ఆలోచనలు గొప్పగా ఉంటాయని, అవి ఆచరణలో పెడితేనే ప్రజలకు ఉత్తమ ఫలితాలు కలుగుతాయని ప్రత్తిపాటి చెప్పారు. తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించాలన్న ప్రభుత్వ సూచనల్ని రైతులు ఆచరణలో పెట్టాలన్నారు. గతంలో చంద్రబాబు నాయకత్వంలో డ్రిప్, స్ప్రింక్లర్ విధానంతో రాయలసీమ రైతులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రత్తిపాటి గుర్తుచేశారు. అదే విధంగా సాగులో సాంకేతికత వినియోగంపై రైతులు ఆలోచనలు మారాలన్నారు. రూ.20 లక్షల సొంత నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థను బాగుచేయించిన సంజీవరాయుడిని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సభసాక్షిగా అభినందించారు. ఈ సందర్భంగా గ్రామంలో 70 ఏళ్ల వయసులో కూడా సుబాబుల్ తో పాటు ఇతర కూరగాయాలు పండిస్తూ, రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న ఒక పెద్దాయనని ప్రత్తిపాటి



అభినందించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ కోడె హనుమంతరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు గట్టినేని విజయ్ సాయి, కేతినేని సతీష్, తుబాటి కిషోర్, రెడ్డయ్య, బొప్పూడి చంద్రశేఖర్, వెంకట స్వామి, ప్రసాద్, మాలెంపాటి ఉమా, శివయ్య, రఘు, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ప్రపంచానికే గొప్ప స్ఫూర్తిదాయకం

### – డి ఆర్ ఓ ఎన్.ఎస్.కె.ఖాజా వలి



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం గొప్ప స్ఫూర్తిదాయకమని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవంను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి డి.ఆర్.ఓ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ దినోత్సవం ప్రజాస్వామ్యానికి పునాది అన్నారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలాధారమైన భారత రాజ్యాంగంను 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ ఆమోదించిందన్నారు. 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన ఈ రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత విస్తృతమైన, సమగ్రమైన రాజ్యాంగంగా గుర్తింపు పొందిందని వివరించారు. భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, ప్రజాస్వామ్య గణతంత్రంగా నిర్వచిస్తూ, ప్రతి పౌరుడికి మౌలిక హక్కులు, బాధ్యతలు, స్వేచ్ఛ ప్రసాదించడం జరిగిందని చెప్పారు. పౌరుల హక్కులను రక్షించే గొప్ప వ్యవస్థ ఏర్పాటుకు రాజ్యాంగం కారణమని, ప్రభుత్వ వ్యవస్థల పనితీరుకు స్పష్టమైన మార్గ నిర్దేశం ఇచ్చిందన్నారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అందించి ప్రతి ఒక్కరికీ సమన్యాయం నిర్దేశించిన ఘనత రాజ్యాంగానిది అన్నారు. భారతదేశ సమగ్రత, ఐక్యతను కాపాడే శక్తిగా ఆయన అభివర్ణించారు. రాజ్యాంగ రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణానికి ప్రధాన శిల్పిగా ఆయన కొనియాడారు. అంబేద్కర్ దూరదృష్టి, న్యాయ నిబద్ధత భారత ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరిచాయన్నారు. రాజ్యాంగం కేవలం పుస్తకంలో ఉన్న పాఠ్య గ్రంథం కాదని, ప్రతి భారత పౌరుడు అనుసరించవలసిన జీవన విధానమన్నారు. ప్రజల్లోని రాజ్యాంగ అవగాహన, బాధ్యతాపై ప్రజాస్వామ్య బలం ఆధారపడి ఉంటుందన్నారు. “రాజ్యాంగం మనకు హక్కులను ఇస్తుంది. అదే సమయంలో మన బాధ్యతలను గుర్తు చేస్తుంది.” అన్నారు. ప్రతి పౌరునికి భావ ప్రకటన స్వేచ్ఛ, సమ న్యాయం, సమాన హక్కులు ఇస్తూ సమాజంలో నడవడిక, విలువలు కలిగి ఉండటం వంటి అనేక అంశాలను ఉద్భోదిస్తూ నిత్య జీవితంలో గొప్ప మార్గదర్శిగా, నిరంతర రక్షకునిగా నిలుస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠిక (ప్రేయంబల్)ను చదివి అందరిచే ప్రతిజ్ఞ గా చేయించారు.రాజ్యాంగ విలువలను పాటించేందుకు సంకల్పంగా పీఠిక పఠనం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, జిల్లా మత్స్య శాఖ అధికారి పి.ఎన్.కిరణ్ కుమార్, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి పూర్ణచంద్ర రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శ్రీచక్ర మెరుపుస్థాపన మహోత్సవం

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పట్టణంలోని , జానపాడు రోడ్డులోగల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు “శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శ్రీ చక్ర మేరువు స్థాపన” (పూర్ణాహుతి) మహోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనటం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పిడుగురాళ్ల పట్టణంలో సుమారు 50 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వాసవి అమ్మవారి దేవస్థానం. మనం ఏ వృత్తిలో ఉన్నా.. ఏ పని చేస్తున్నా.. అమ్మవారి ఆశీస్సులు మన మీద ఎల్లప్పుడూ ఉండాలన్నారు. 28 తేదీన ఆర్యవైశ్య సభ్యులు గురజాల నుండి 29 తేదీన పిడుగురాళ్ల నుండి అమ్మవారి దర్శనం చేసుకొని తిరుమల తిరుపతి దేవస్థానం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనమునకు 50 మంది మహిళలను తీసుకెళ్దాం అన్నారు. మనం గతంలో ఒకసారి వెళ్లి వచ్చాం. ఇది రెండవసారి, సంకురాత్రి తరువాత మనం మూడోసారి కూడా దర్శనానికి రెడీ అవుదాం అన్నారు. అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలి, ఆర్యవైశ్య సోదరులు, ఆర్యవైశ్య సమాజం చల్లగా ఉండాలని ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులను కించపరుస్తూ పాటలు పాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### – వెలగలేటి గంగాధర్ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** బ్రాహ్మణులను కించపరిచే విధంగా పాటలు పాడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అంటూ అరండల్ పేట పోలీస్ స్టేషన్ లో రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్ , కూటమి నేతలు తదితరులు కంప్లైంట్ ఇచ్చారు. ఈసందర్భంగా వెలగలేటి గంగాధర్ మాట్లాడుతూ ఇటీవల దప్పు చంద్రన్న సంస్కరణ సభలో జి. డి. సారయ్య అనే గాయకుడు బ్రాహ్మణ జాతిని, బ్రాహ్మణుల ఆచార వ్యవహారాలను కించపరుస్తూ బ్రాహ్మణులను కించపరిచే విధంగా ఏక వచనంతో సంబోధిస్తూ “అంగీ తొడగవెందుకయ్యా ఓ బాపనయ్య” అంటూ పాట పాడటం యావత్తు బ్రాహ్మణ జాతిని అవమానించడమేనన్నారు. భారత రాజ్యాంగం మనకు నచ్చిన మతాన్ని నచ్చిన కులాన్ని నచ్చిన వృత్తిని ఎంచుకునే హక్కు ఇచ్చిందన్నారు. బ్రాహ్మణ కులాన్ని బ్రాహ్మణులను దూషిస్తూ వారి ఆచార వ్యవహారాలను అవహేళన చేస్తూ పాటల రూపంలో బ్రాహ్మణులకు వ్యతిరేకంగా, ఇతర కులాల వారిని మతాల వారిని రెచ్చగొట్టే విధంగా పాటలు పాడటం నేరం అవుతుందన్నారు. జి.డి. సారయ్య పాడినపాట యూట్యూబ్ లలో ఎంతోమంది చూస్తున్నారు. ఆ పాటను యూట్యూబ్ లలో చూస్తున్న వారు బ్రాహ్మణులను అవమానపరచడమే అని అన్నారు. బ్రాహ్మణులు ధరించే జంధ్యాన్ని గాయత్రీ మాతగా ఆరాధిస్తారు. బ్రాహ్మణులే కాకుండా వైశ్య, క్షత్రియ, చాతుర్ వర్ణాల వారు ఇతర కులాలు



కూడా జంధ్యాన్ని ధరిస్తారు. గాయత్రీ దేవిగా భావిస్తారు. అలాంటి జంధ్యాన్ని తీసివేయమని అవహేళన చేస్తూ పాటలు పాడటం ఆ గాయత్రి మాతను అవమానపరచడమే అవుతుంది అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, పాలపాటి రవికుమార్, తాడువాయి రామకృష్ణ, ఏలూరి లక్ష్మి, బొల్లాప్రగడ శ్రీదేవి, ప్రతాప ప్రసాదు, సాయి రాధాకృష్ణ, టీడీపీ నాయకులు ఉయ్యాల శ్యాంవరప్రసాద్, నందిరాజు మీనాక్షి, అఖిల భారత బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనసేన నాయకులు పుల్లాభట్ల ఫణికుమార్ శర్మ, ఘంటసాల శ్రీకృష్ణ కౌండిన్య, హిందూ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు మున్నలూరి నాగేశ్వరరావు, దారా అంబేద్కర్, ఈదర శ్రీనివాసరెడ్డి, ఈమని మాధవరెడ్డి, కుమార్ గౌడ్, జితేంద్ర గుప్తా, కుర్ర శ్రీనివాస్ నాయక్, పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

# చిలువూరులో జాతీయ రాజ్యాంగ దినోత్సవం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు .కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ షేక్ జబీన్ హాజరయ్యారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఉర్దూ పాఠశాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలువూరు మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి ఎం . శరత్ సచివాలయ ,పంచాయతీ సిబ్బంది ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం ఆమోదించి నేటికి 76 సంవత్స రాలు గడుస్తున్న సందర్భంగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీని నిర్వహించి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు పట్టణంలోని బాపనయ్య నగర్ 12వ వార్డు, గడియార స్తంభం సెంటర్లో గల అంబేద్కర్ పల్లు విగ్రహాల వద్ద ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ స్కూల్ లోని విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేసి భారత రాజ్యాంగం గొప్పతనం గురించి వివరించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుక లు ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ దేశ ప్రధాని దగ్గర నుండి అన్ని వ్యవస్థల అధికారులు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటే నరసరావుపేట పట్టణంలో అంబేద్కర్ విగ్రహాన్ని అపరిశుభ్రంగా ఉంచటంలో అధికారులు నిర్లక్ష్యం గా వ్యవహరించారని రాజకీయ నాయకు ల వర్ధంతి జయంతి కార్యక్రమా లకు ముందుగా హడావుడి చేసే అధికారులు దేశానికి రాజ్యాంగాన్ని అందించి నీ వ్యవస్థలకు ఊపిరి పోసిన రాజ్యాంగ ప్రదాత విగ్రహం శుభ్రం చేయకపోవడం చాలా బాధాకరమని






దేశంలో కూడా రాజ్యాంగం అనుసరించి పరిపాలన కరువైందని ప్రజలు చైతన్యవంతులై గ్రామ గ్రామాన అంబేద్కర్ ని తీసుకెళ్లే విధంగా యువత రావాలని కోరారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు విస్తాల జయరావు, ఏపీ గిరిజన సంఘాల ఉపాధ్యక్షుడు కోటా నాయక్, జన జాగృతి మహిళా మండలి అధ్యక్షురాలు పిడతల రమాదేవి, పల్నాడు జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గోదాబాల, నరసరావుపేట మండల అధ్యక్షుడు ముచ్చు బ్రహ్మం, నరసరావుపేట పట్టణ సెక్రటరీ మెడబలిమి సాంబశివ, నరసరావు పేట మండల యూత్ అధ్యక్షుడు కోపూరీ సురేష్, రొంపిచర్ల మండలం అధ్యక్షుడు ఉన్నం శ్రీను, ముచ్చు ముసలయ్య, ముప్పాళ్ళ మండల అధ్యక్షులు చావా చంద్ర, జాస్తి నాగ మల్లేశ్వరరావు, జంగా సీతయ్య, చావా నాగేశ్వరరావు, కళ్లగడ్డ బబ్లూ, బాపనయ్య నగర్ యూత్, గోదా నీలాంబరం, ప్రదీప్, చావా బాబు, జంగా జోజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యన్ఇ సి కళాశాలలో భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో 75వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఐక్యుఎసి మరియు యం బి ఎ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌరవనీయులైన అడ్వకేట్ టి. అమూల్య మరియు మైండ్ విజన్ వేణు గోపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన చారిత్రక దినమని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకోవ డం తో పాటు విధులను సక్రమంగా నిర్వర్తించ డం ప్రతి పౌరుని బాధ్యత అని సూచించారు. అలాగే విద్యార్థులకు ప్రస్తుత చట్టాలు మరియు వాటి ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడు తూ 448 ఆర్టికల్స్, 12 షెడ్యూల్స్, 25 భాగాల తో ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం మన దేశానికి ఉన్న గౌరవం అని దానిని కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి పైనా






ఉంటుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2015 నుండి నవంబర్ 26ను భారత రాజ్యాంగ దినోత్సవం'గా నిర్వహించా లనే నిర్ణయం తీసుకున్నట్లు గుర్తు చేశారు. అంబేద్కర్ ప్రపంచ వ్యాప్తంగా 60 దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి మూడు సంవత్సరాల సమయాన్ని వెచ్చించి మన దేశానికి విశిష్టమైన రాజ్యాంగాన్ని అందించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులకు అనేక చట్టాలను వివరించి అవగాహన కల్పించినందుకు అతిథులు టి. అమూల్య కి మరియు మైండ్ విజన్ వేణు గోపాల్ కి కళాశాల తరఫున ధన్యవాదాలు తెలియజేసి వారిని శాలువాతో సత్కరించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినం దుకు కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వర రావు, వైస్ చైర్మన్ చక్రవర్తి, సెక్రటరీ ఎం. రమేష్ బాబు అలాగే ఐక్యుఎసి మరియు యం బి ఎ విభాగాధిపతి డాక్టర్ వై. అంకిరెడ్డి అభినందనలు తెలిపారు.



# ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో భారత రాజ్యంగ ఆమోద దినోత్సవ వేడుకలు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో భారత రాజ్యంగ ఆమోద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ డా॥ జి.నాగమల్లేశ్వర రావు తెలియజేసారు. ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి.నాగ మల్లేశ్వర రావు మాట్లాడుతూ భారత రాజ్యాగం ఆమోదింపబడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఆనదింపదగ్గ విషయం అని హర్షం వ్యక్తం చేశారు. రాజ్యాంగం అమలులోకి రాకముందు బ్రిటీష వారి పాలనలో ఉన్న మనదేశం ఎన్నో అవమానాలతో పాటు, అవకాశాలను కోల్పోయిందన్నారు. స్వాతంత్రోద్యమంలో భారతీయ ప్రజలను సంఘటితం చేసి, నవ భారత నిర్మాణానికి దిక్సూచి అయింది మన భారత రాజ్యంగామేనని తెలిపారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతుత్వం మరియు అందరికి సమాన అవకాశాల కోసం డా॥ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యంగ రచనా కమిటి అధ్యక్షులు గా చేసిన కృషి ఎనలేనిదని సెక్రెటరీ అండ్ కరస్పాం డెంట్ షేక్ కరీం మోహిద్దీన్



మేనేజింగ్ డైరెక్టర్ డా॥ షేక్ మస్తాన్ షరీఫ్ తెలిపారు. భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సార్వభౌమాధికార, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా స్థాపిం చడానికి మరియు దాని పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడానికి కృషి చేస్తామని విద్యార్ధులచే కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి.నాగ మల్లేశ్వర రావు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ షేక్. మీరావలి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.కె. నజీమా, సైన్స్, హ్యూమానిటీస్ విభాగాదిపతి జి. కరుణాకరబాబు, ఈ.సి.ఈ విభాగాదిపతి డా. షేక్. బషీరా, సి.యస్.సి విభాగాదిపతి డా. బి. రమేష్ బాబు, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీ విభాగాదిపతురాలు డా. పి. వాసంతి, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. షేక్. ముజీర్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిర్రా సుబ్బారెడ్డి మృతి తెదేపా పార్టీకి తీరని లోటు

## – కొమ్మాలపాటి శ్రీధర్

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** చిర్రా సుబ్బారెడ్డి మృతి తెదేపా పార్టీకి తీరనిలోటని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు చిర్రా సుబ్బారెడ్డి అనారోగ్యముతో మృతిచెందగా బుధవారం పెద్దకర్మ సందర్భంగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ సుబ్బారెడ్డి 1983 నుండి తెలుగుదేశం పార్టీలో సభ్యునిగా ఉంటూ గ్రామ పార్టీ అధ్యక్షులుగా పార్టీ



అభివృద్ధికి కృషి చేశారని వారి సేవలు మరువలేమని సుబ్బారెడ్డి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని అన్నారు. నివాళులర్పించినవాళ్లు జిల్లా టిడిపి నాయకులు అర్తిమల్ల రమేష్, బెల్లకొండ రాంగోపాలరావు, భాష్యం ఆంజనేయులు, మల్లెల నరసయ్య, శ్రీనివాస్ రెడ్డి, కళ్ళం సుందర్ రామిరెడ్డి, మద్దినేని సత్యనారాయణ, రామకోటి రెడ్డి, వెంకటరెడ్డి, నాగేళ్ల అమరారెడ్డి, అనిల్, జంగాల ప్రసాద్ తదితరులు పాల్గొని సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ప్రపంచంలోనే మన రాజ్యాంగం గొప్పది



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే మన రాజ్యాంగం గొప్పదని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి పద్మజ అన్నారు గుంటూరు చౌత్రా సెంటర్లోని ప్రభుత్వ బాలికొన్నత పాఠశాలలో జరిగిన రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని వారు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండి రాజ్యాంగ నిబంధనలకు లోనై నడుచుకోవాలని, దేశంలో ఎన్నో మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికీ మన దేశం లౌకికవాదానికి కట్టుబడి ఉండటానికి కారణం రాజ్యాంగమేన ని అన్నారు సోషల్ ఉపాధ్యాయులు ఉషా పద్మ, సౌజన్య, రాబియాబ విద్యార్థినిలచే భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులచే ఏర్పాటుచేసిన అసెంబ్లీలో తిలకించారు రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ఉపాధ్యాయులు రమాదేవి, విజయలక్ష్మి, రాధా, ప్రమీల, అన్నపూర్ణమ్మ, భాస్కర్ రావు గాంధీ, శ్రీనివాసరెడ్డి, అబ్దుల్ కలాంతదితరులు పాల్గొన్నారు.

# కోర్టు హాల్లో రాజ్యాంగ దినోత్సవం



**గురజాల మేజర్ న్యూస్ :** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గురజాల కోర్టు హాల్ నందు న్యాయమూర్తులు, సిబ్బంది రాజ్యాంగ పీఠిక చదివారు హైకోర్టు వారి ఆదేశాల మేరకు పదవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి ప్రియదర్శిని సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సత్యనారాయణ అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ పి అలేఖ్య ఈ కార్యక్రమం నిర్వహించారు.

# రాజ్యాంగ ఆమోద దినోత్సవం



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు సందర్భంగా మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాచవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులచే వాక్ అసెంబ్లీ, నిర్వహించే బహుమతులు అందజేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా ఆయా పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.తురకపాలెం సచివాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం రెవిన్యూ విఆర్ఓ, లు సిబ్బందిచే ప్రతిజ్ఞ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కీర్తి సుధా స్రవంతి, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు వరప్రసాద్, మండల తెలుగు యువత అస్సాన్వలి, మాజీ సర్పంచ్ మాబు వలి, ఆయా గ్రామాల వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పంజాబ్, సింధు నూతన బ్రాంచ్ ను ప్రారంభించిన

## – శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి గ్రామం నందు "పంజాబ్ అండ్ సింధు బ్యాంక్" కామేపల్లి నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని "పంజాబ్ అండ్ సింధు బ్యాంక్" కామేపల్లి నూతన బ్రాంచ్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**యడ్లపాడు(చిలకలూరిపేట), మేజర్ న్యూస్ :** పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో బుదవారం జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం జరిగింది. ఇందులో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు భారత రాజుంగపై క్విజ్ పోటీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇండియన్ రెడ్ క్రాస్ పూర్వపు కార్యదర్శి జంపని భాస్కరరావు హాజరై విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి రాజ్యాంగం రాసిన అంబేత్కర్ మహాశయుడు ప్రజలందరికీ ఆరాధ్యదైవం అన్నారు. పౌరులంతా రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దీన్ని తూచా తప్పక పాటించాలన్నారు. తొలుత అంబేత్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**క్విజ్ పోటీ విజేతలు** ప్రథమ బహుమతి ఏఎంజీ హైస్కూల్, ద్వితీయ బహుమతి ఆర్వీఎస్ (ఇంగ్లీష్ మీడియం) హైస్కూల్, తృతీయ బహుమతి ప్రసన్న లక్ష్మి హైస్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గార్డ్స్ అధ్యక్ష కార్యదర్శి దాసరి ధనలక్ష్మీ, పొనుగుబాటి బుల్లిబాబు, మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, చిట్టిబాబు, డా.పి.వి. సుబ్బరావు, చుక్కా విన్సెంట్ పాల్, జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు ధూళిపాళ వెంకట్రావు, జాఫర్, దార్ల బుజ్జిబాబు, గ్రంధాలయ సిబ్బంది అచ్చమ్మ, సరోజినీ, సాంబిరెడ్డి తదితరులున్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** పిడుగురాళ్లపట్టణంలోని రాజ్యాంగ దినోత్సవం, జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ సర్కిల్ నందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## రాజ్యాంగ సృష్టికర్తను విస్మరించడం అనైతికం




**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకానిలో రాజ్యాంగ దినోత్సవం రోజున అంబేద్కర్ గారిని ఘోరంగా అవమానించిన కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష వైసిపి నాయకులు ఈ సందర్భంగా ఈ పార్టీల వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించినట్లు బలహీన వర్గాల సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంతేటి యలమందరావు దళిత బిసి కాపు సంఘాల నాయకులు పేర్కొన్నారు ఈ సందర్భంగా యలమందరావు మాట్లాడుతూ కూటమి నాయకులు పత్తిపక్ష వైసిపి అంబేద్కర్ గారిని ఆయన రాసిన రాజ్యాంగాన్ని కేవలం అవసరాలకి వాడుకొని ఆయనను పక్కన పెడుతున్నారన్న దాన్ని పెదకాకాని నాయకులు నిజం చేశారు ఈరోజు టిడిపి వైసిపి నాయకులు అధికారంలో ఉంటే ఒకలాగా అధికారం కోల్పోతే ఒకలాగా రాజ్యాంగాన్ని అనుసరిస్తారు ఈరోజు మత గ్రంధాలను సైతం స్వేచ్ఛగా ఆచరించగలుగుతున్నారంటే దానికి కారణం బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం కాదా ఈరోజు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అలాగే ఓసీలు అప్రా క్యాస్ట్ వారు అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రం సౌభ్రాంతత్వం హక్కులు రిజర్వేషన్లు సమస్తం రాజ్యాంగ హక్కులు కాదా ఆ మహానుభావుడిని స్మరించుకునే తీరికలేని నాయకులకు రాజ్యాంగం పేరు ఎత్తే హక్కు లేదని అన్నాడు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు గోళ్ళ శ్యాం ముఖర్జీ బాబు. పెండెం విజయ్ బాబు.కుక్కల సోమేష్ . కర్లపూడి వెంకాయమ్మ. గంగవరపు మధుబాబు. లింగంగుంట కిషోర్. బండ్లమూడి ప్రవీణ్. దేవరపల్లి డేవిడ్. బండ్లమూడి శేషయ్య. గాలి మధుబాబు. తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ప్రాముఖ్యతను తెలిపేందుకే ఆమోద దినోత్సవం





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** భారతదేశ రాజ్యాంగ విలువలను గౌరవించడానికి, పౌరులకు రాజ్యాంగ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడానికి రాజ్యాంగ ఆమోద దినోత్సవం నిర్వహించుకుంటున్నామని వక్తలు పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గంలోని రాజకీయ పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు జరిగాయి. వైయస్సార్సీపి ఆధ్వర్యంలో...వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటానికి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.. ముందుగా వారు పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి తాలూకా సెంటర్ లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ మండల పార్టీల నాయకులు,ఎస్సీ సెల్ మండలాల అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

**నందిగామ లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**

భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని నందిగామలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ బండి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమం లో ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ ల చిత్రపటాలకు ఘనంగా నివాళు లర్పించారు. ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనదని వెల్లడించారు. డిప్యూటీ ఎంపీడీవో సుధారాణి, సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి తదితరులు ప్రసంగించారు. మండల పరిషత్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ విజయ సుందర్ దాస్, నందిగామ పంచాయతీ కార్యదర్శులు కుంభా వెంకటేశ్వర్లు చిలువూరి కృష్ణ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



**ముప్పాళ్ల లో..** ముప్పాళ్ళ మండల్ పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో పి రత్నం ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరిగింది. కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మణిరాజు, ఏపీఎం బాలస్వామి, ఏపీవో ఏడుకొండలు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు తదితరులున్నారు.

**చైతన్య భారతి సంస్థ ఆధ్వర్యంలో...**

తాలూకా సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా చైతన్య భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ అమోధించిన రోజును ఘనంగా జరుపుకోవటం జరిగింది. సంస్థ అధ్యక్షులు డి. జానకి రామయ్య, ఉపాధ్యక్షులు పి. ఆంజనేయులు, సెక్రటరీ కె ప్రేమ్ కుమార్,ట్రెజరర్ మల్లేశ్వరావు, ఎ. ప్రభుదాస్ పి. పెద్దన్న మొదలగు వారు పాల్గొన్నారు

## రైతుకు అండగా కూటమి ప్రభుత్వం
## రైతులకు యూరియా పంపిణీ చేసిన నాయకులు




**పెదకాకాని మేజర్ న్యూస్:**రైతు ఆనందంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సమన్వయంతో పెద్దకాకాని మండలంలో రైతులకు యూరియా కొరత లేకుండా చూడగలుగుతున్నామని పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొలివేటి మురలీకృష్ణ తెలిపారు బుధవారం పెదకాకాని మండలంలో ని తక్కెళ్ళపాడు మరియు ఉప్పలపాడు గ్రామాలలో నూతనంగా లైసెన్స్ పొందిన ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీస్ లలో డిస్ట్రిక్ట్ మేనేజర్ మార్క్ఫెడ్ నరసింహారెడ్డి మరియు గుంటూరు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎన్ మోహన్ రావు సమక్షంలో మొదటి ఎరువుల లోడు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తక్కెలపాడు చైర్మన్ జాలాది బ్రహ్మయ్య పిఏసిఎస్ చైర్మన్ ఉప్పలపాడు మైళ్ళ సుబ్బారావు ఉప్పలపాడు సర్పంచ్ శ్రీనివాసరావు ఉప సర్పంచ్ భూషి బాబు తక్కెళ్ళపాడు గ్రామ నాయకులు మల్లికార్జున సంజీవరావు డిస్టిక్ మేనేజర్ మార్క్ఫెడ్ మాట్లాడుతూ జిల్లాలో యూరియాకు ఎటువంటి కొరత లేదని చెప్పి గోదాములలో ఐదువేల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ ఉందని తెలిపినారు కావున రైతులు ఎవరు అధైర్య పడకుండా ముందుగానే యూరియా కొని ఇండ్లలో దాచుకోకుండా ఉండగలరని చెప్పినారు తదుపరి మండల పార్టీ అధ్యక్షులు మురలీకృష్ణ మాట్లాడుతూ యూరియా కొరత లేకుండా మండలంలోని నాయకులందరూ సమన్వయంగా పనిచేసే గత ఖరీఫ్లో మండలంలో యూరియా కొరత లేకుండా చేయుటకు దోహదపడిన పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కి ధన్యవాదములు తెలిపినారు అదే విధముగా యూరియా కి బదులుగా కొంతమేర నానో యూరియా కూడా వాడమని రైతులకు తెలిపినారు ఈ కార్యక్రమంలో ఏడిఏ మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమం అనేటువంటిది గత రెండు రోజుల నుంచి జరుగుతున్నది దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఐదు ముఖ్యమైన కార్యాచరణ విధానాలు అమలు చేస్తున్నామని తెలిపి కార్యాచరణకు సంబంధించిన పాంప్లెట్స్ ను రైతులకు పంచి వాటి గురించి వివరంగా రైతులకు తెలిపినారు తదుపరి సొసైటీ చైర్మన్లు సుబ్బారావు బ్రహ్మయ్య మాట్లాడుతూ ఈ రెండు గ్రామాలలో రాబోయే సీజన్లో రైతులకు ఎటువంటి కొరత లేకుండా చూసుకుంటామని చెప్పినారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మల్లికార్జున రావు కృష్ణ మరియు తదితరులు పాల్గొనినారు

## ఎన్జీవో అసోసియేషన్ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి
## ఎన్నికల అధికారి కె ఎస్ సుకుమార్



**తెనాలి, మేజర్ న్యూస్:**స్థానిక కొత్తపేటలోని ఎన్జీవో హోమ్ లో ఈనెల 29వ తేదీన జరగనున్న ఏపీ ఎన్జీవో తెనాలి శాఖ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి కె ఎస్ సుకుమార్ బుధవారం తెలిపారు. ఓటింగ్ ప్రక్రియను శాంతియుతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా గుర్తింపు పత్రం తమ వెంట తీసుకురావాలని స్పష్టం చేశారు. సంబంధిత శాఖ ద్వారా జారీ చేయబడిన ఉద్యోగి యొక్క ఐడి కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ పాన్ కార్డ్, సంబంధిత డిపార్ట్మెంట్ డిడిఓ సంతకం కలిగిన మరియు రౌండ్ సేల్ వేసిన ఐడి కార్డు లలో ఏదో ఒకటి తీసుకొని రావాలని ఆయన కోరారు. గుర్తింపు కార్డు తీసుకురాని వారు ఓటు వినియోగించుకునే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించి, ఎన్నికల కేంద్రానికి సమయానికి హాజరై, క్రమశిక్షణతో, ఓటు వేసి ఎన్నికల ప్రక్రియ ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి కె. విజయ బాబు, ఎన్నికల పరిశీలకులు ఎల్. శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## విజ్ఞాన్ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:**విజ్ఞాన డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆద్యర్యంలో పెదపలకలూరు లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎన్ ఎస్ ఎస అధికారి డాక్టర్ ఎం.సుధాకర్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరం లో 300 మందికి నేత్ర మరియూ దంత, చక్కెర, పరీక్షలు చేయించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనురాధ, ఎన్ఎస్ఎస్ అధికారులు సి.హెచ్.అంకపనాయుడు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సుధాకర్ నీరు, చెట్టు, గాలి వ%శీ%టి పంచభూతాల గురించి కూడా వివరించారు.

# భారత రాజ్యాంగం దేశానికి దిక్సూచి

## - ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం దేశానికి దిక్సూచి వంటిదని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. బుధవారం నరసరావుపేటలో దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదా రమేష్ కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ ఆమోద వజ్రోత్సవ ర్యాలీ కార్యక్రమం ఘనంగా జరిగింది. పట్టణంలోని ఎస్ ఎస్ అండ్ ఎన్ కళాశాల వద్ద నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు భారత రాజ్యాంగ వజ్రోత్సవ ర్యాలీ ఘనంగా జరిగింది. అనంతరం ప్రపంచ మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఇటువంటి రాజ్యాంగం లేని కొన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంలో కొట్టు మిట్టాడని డాక్టర్ చదలవాడన్నారు. అనంతరం దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశంలో నివసించే ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాత్రుత్వం కలిగి ఉండాలని భారత రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికి హక్కులను కల్పించార ని మహిళలకు భారత రాజ్యాంగంలో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించారని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి వారికి ఇష్టమైన నాయకుని వారే ఎన్నుకునే విధంగా ఓటుహక్కుని కల్పించారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలాగా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వంకాయలపాటి రవి, చేపూరి వెంకట్రావు, పూనూరు కృష్ణకుమారి, ఈదర గోపీచంద్, వెన్న రవీంద్రారెడ్డి, కాసా రాంబాబు, అప్పిశెట్టి వెంకటేశ్వరరావు, అమ్మ జలాని, చింతిరాల బాలు, మడకా ప్రసాద్, సంజీవరావు, తాళ్లూరి సత్యనారా యణ తదితర నేతలు అంబేద్కర్ వాదులు, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పల్నాడు జిల్లా పోలీసులు

### డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాని కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) జెవి.సంతోష్



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా నరసరావుపేట లోని జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) జెవి.సంతోష్, అదనపు ఎస్పీ (ఏఆర్) సత్తిరాజు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొని భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి, మహామే ధావి, సామాజిక న్యాయ సమరయోధుడు డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాని కి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఎస్పీ (అడ్మిన్) మాట్లాడుతూ అచంచలమైన కృషి, అపారమైన జ్ఞానం, దూరదృష్టి, సమానత్వం పట్ల నిలకడైన నిబద్ధతతో డా. బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం, ప్రపంచంలో అత్యుత్తమ ప్రజాస్వా మిక రాజ్యాంగాల లో ఒకటిగా నిలిచిందని అన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించబడిన రోజు గుర్తుగా ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించబడుతున్నది. రాజ్యాంగం కేవలం చట్టపరమైన పుస్తకం మాత్రమే కాకుండా, దేశ పరిపాలనకు మార్గదర్శక గ్రంథమని, ప్రతి పౌరుడు పాటించాల్సిన విలువలు, హక్కులు, బాధ్యతలు ఈ గ్రంథంలో పొందుపరచ బడ్డాయని వివరించారు.



భారత రాజ్యాంగాన్ని దృఢమైన, సమగ్ర, సమాన హక్కులను కలిగిం చిన గ్రంథంగా తీర్చిదిద్దడంలో అంబేద్కర్ గారి కృషి ఎనలేనిదని, ఆయన దూరదృష్టి, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత అపూర్వమని అన్నారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది రాజ్యాంగ పరిరక్షణలో ముందుండాలని, పౌరుల హక్కులను కాపాడేందుకు న్యాయం, సమానత్వం, నిబద్ధత వంటి రాజ్యాంగ విలువలను పోలీసింగ్‌లో ప్రతిబింబించాలి అని కోరారు. అనంతరం అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రమాణంలో రాజ్యాంగాన్ని గౌరవించడం, పౌరుల హక్కులను కాపాడడం, నిష్ఠ, న్యాయం, సమానత్వం దేశాభివృద్ధి పట్ల కట్టుబడి పనిచేయడం వంటి అంశా లు పునరుద్ఘాటించ బడ్డాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తో పాటు ఆర్ఐ లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరండి జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి జి. సంజీవ్ కుమార్



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం సందర్భంగా నరసరావుపేట లోని కోటప్పకొండ రోడ్ నందు గల జిల్లా రోడ్డు రవాణా శాఖ కార్యాలయంలో బుధవారం వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని జిల్లా రోడ్డు రవాణా శాఖ అధికారి జి సంజీవ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సంజీవ్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహనాల వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పాటించాలన్నారు. కూడళ్ల వద్ద సిగ్నల్స్ తప్పనిసరిగా అనుసరించి నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని వేగ నిరోధకాలతో పాటు వాహనదారులు అర్థమయ్యే విధంగా ప్రమాద ప్రాంతాలు మూల మలుపు ప్రాంతాలలో నిబంధనలు పాటించాలని తెలిపారు. సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా రవాణా శాఖ నుండి సేవలను మరింత వేగంగా అందించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతా నియమ, నిబంధనలను వివరిస్తూ ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రవాణా శాఖ అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కార్యాలయం సిబ్బందితో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో వెహికల్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన

### - ఎమ్మార్పీఎస్ నాయకులు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగం 75 ఏళ్లు రాజ్యాంగాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా పిడుగురాళ్ల పట్టణంలోని అంబేద్క ర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు దేగల అబ్రహం ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ప్రపంచంలోనే రాజ్యాంగాల న్నిటినీ అధ్యయనం చేసి, తను మేధస్సు శ్రమను వెచ్చించి అద్భుత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారన్నారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల పట్టణ టీడీపీ అధికార ప్రతినిధి మందా దేవిడ్ కుమార్ మాట్లాడుతూ.. ఒకే.. ఒకే ఓటు ఒకే విలువ అనే రాజకీయ సమానత్వాన్ని అందిస్తూ.. ప్రజలందరికీ సామాజిక ఆర్థిక న్యాయాన్ని వాగ్దానం చేశారు అంబేద్కర్ అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు వర్ల అగస్టీన్ మాట్లాడుతూ అసమానతల, వివక్షతల మనుధర్మ భావజాలాన్ని వదిలించుకొని అందరికీ సమానత ప్రతిపాదికపై భారత రాజ్యాంగం రూపొందడం ఆధునిక భారతదేశం సాధించిన గొప్ప ప్రజాస్వామిక విప్లవంగా చెప్పక తప్పదని, ఈనాటి యువతరానికి భారత రాజ్యాంగ విశిష్టతను గొప్పతనాన్ని చాటి చెప్పాల్సిన బాధ్యత అవసరం ఎంతగానో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రామా ఇశ్రాయేలు, సంద్రపాటి నాగేశ్వరరావు, ఖమ్మంపాటి గురవయ్య, ఏసుప్రభు సాగర్, మంగళంపల్లి లాజర్, దేగల మరియదాసు, వాయురి వెంకట్రావు ,పిడుగురాళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చల్లగుండ్ల రూబేన్, ఆర్టిఐ జిల్లా కార్యకర్త కోడి రెక్క కుమార్, బొక్క శ్రీనివాస్, గుజ్జర్లపూడి కరుణాకర్, మంద అబ్రహం, ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎబు, మంద వెంకటేశ్వర్లు, నీలగిరి, ఎస్కే సిలార్, మీసాల లాజర్, మీసాల చిన్న, కొత్తపల్లి రమేష్, బాల మారా వెంకటరెడ్డి, మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ప్రచారక్ రామ్ లాల్ జీ తో మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వక భేటీ



**మంగళగిరి మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (RSS) అఖిల భారతీయ సంపర్క్ ప్రముఖ్ రామ్ లాల్ జీతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. 2006-19 వరకు రామ్ లాల్ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా(సంస్థ), ఆర్ఎస్ఎస్ లో వివిధ ఉన్నత హోదాల్లో పనిచేశారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ రంగాల ప్రముఖులతో ఆయన సమావేశం అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులతో ఆయన భేటీ అయ్యారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వెళ్లి రామ్ లాల్ కు స్వాగతం పలికారు. దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ చేపట్టిన కార్యక్రమాలు, సంస్థ విశిష్టతను ఈ సందర్భంగా రామ్ లాల్ వివరించారు. అనంతరం రామ్ లాల్ ను మంగళగిరి శాలువాతో మంత్రి లోకేష్ ఘనంగా సత్కరించారు. బాలల రాజ్యాంగ పుస్తకాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కె.అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎన్ఎండీ ఫరూఖ్, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, ఎస్.సవిత, కొండపల్లి శ్రీనివాస్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డోలా బాల వీరాంజనేయస్వామి, సత్యకుమార్ యాదవ్, ఆనం రాంనారాయణరెడ్డి, కొలుసు పార్థసారథి, వాసంశెట్టి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## పెదరావూరులో రైతన్న మీకోసం

**తెనాలి మేజర్ న్యూస్ :** మండలంలోని పెదరావూరు గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ శ్రీమతి పద్మావతి, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.విజయ్ బాబు, మండల వ్యవసాయాధికారి కె. సుధీర్ బాబ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ పద్మావతి మాట్లాడుతూ రాబోయే ఐదేళ్లలో రైతులను రాజులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన ఐదు విధానాలను ప్రతి రైతు దాకా తీసుకెళ్లే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి సుధీర్ బాబు మాట్లాడుతూ ఈ వారం రోజులు వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది మండలం లోని అన్ని గ్రామాల్లోని ప్రతి రైతును ప్రత్యక్షంగా కలిసి అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. నీటి భద్రత, డిజిటల్ వ్యవసాయం, ఆధునిక సాంకేతికత, సమగ్ర మార్కెటింగ్, పంటల లాభదాయకతపై రైతులకు వివరించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మురళి విఏఏ వాకా విజయ్ రైతులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# యాదవులంతా ఐకమత్యంతో ముందుకు సాగాలి




**మంగళగిరి, మేజర్ న్యూస్:** యాదవులంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని యాదవ సంఘం నేతలు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని బీసీ వై రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నగరంలోని ఇందిరా నగర్ శ్రీకృష్ణుని గుడి విషయంలో సమాచారం లోపం కారణంగా కొందరి మధ్య భేదాభిప్రాయాలు చోటు చేసుకోవడం బాధాకరమన్నారు. బీసీవై పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ మంగళగిరి పర్యటనను అడ్డుకుంటామని కొందరు సంఘీయులు విలేకరుల సమావేశంలో మాట్లాడటం బాధాకరమన్నారు. నగరంలోని ద్వారకా నగర్ లో నిర్మించనున్న శ్రీకృష్ణుడి గుడి నిర్మాణానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధానిలో యాదవ సంగీయుల కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇటీవల జరిగిన వన సమారాధనలో టిడిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మల్ల శ్రీనివాసరావు చెప్పినట్లు తెలిపారు. అదేవిధంగా మంగళగిరి నియోజకవర్గంలో కూడా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించేందుకు మంత్రి నారా లోకేష్ సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. బీసీవై రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ ద్వారకా నగర్ లో నిర్మించనున్న శ్రీకృష్ణుడు గుడికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కుల ప్రయోజనాల కోసం యాదవ సంఘీయులంతా ఐక్యంగా భవిష్యత్తు నాయకులకు మద్దతు తెలపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో యాదవ సంఘం నేతలు తుల్లిమిల్లి రామకృష్ణ, సూరబోయిన మురళీ కృష్ణ, నల్లగొర్ల శివరామకృష్ణ, తోట శ్రీనివాసరావు, బైరబోయిన శ్రీనివాసరావు, తాడిబోయిన బాస్కర్, ఆలా వెంకట నారాయణ పాల్గొన్నారు.



## రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత

**– ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ**

**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గుంటూరు రేంజ్ కార్యాలయంలో బుధవారం ఘనంగా భారత రాజ్యంగా దినోత్సవ కార్యక్రమం జరిగింది. గుంటూరు రేంజ్ కార్యాలయంలో ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ డా. %దీ.=%.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించి, భారత రాజ్యాంగ ప్రవేశికను పఠించడం ద్వారా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా గౌరవ ఐజీ మాట్లాడుతూ..."భారత రాజ్యాంగం మన దేశ ప్రజాస్వామ్యానికి పునాది. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను రక్షించే పవిత్ర గ్రంథం ఇది. డా. బి.ఆర్. అంబేద్కర్ దూరదృష్టి, నిబద్ధత, కృషి కారణంగానే ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారతదేశం పొందింది" అని పేర్కొన్నారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది రాజ్యాంగ బద్ధ బాధ్యతలను ఎప్పటికప్పుడు గుర్తుంచుకుని, ప్రజలకు న్యాయ సమ్మత, పారదర్శకతతో కూడిన సేవ చేయాలని సూచించారు. ప్రజల హక్కులు, స్వేచ్ఛలను కాపాడటం పోలీస్‌ల ప్రధాన కర్తవ్యమని, ఇందుకు రాజ్యాంగం మార్గదర్శకమని గుర్తుచేశారు. చివరిగా ఐజీ పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి, ప్రజలకు రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## లా కళాశాలలో నేషనల్ కానిస్టిట్యూషన్ డే సెలబ్రేషన్స్ వేడుకలు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం కేశనుపల్లి గ్రామంలోని యం ఎ యం లా కళాశాలలో నేషనల్ కానిస్టిట్యూషన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ అడ్వకేట్, నరసరావుపేట బార్ అసోసియేషన్ కొండా సాంబశివరావు హాజరై, రాజ్యాంగ విలువలు, న్యాయ వ్యవస్థ పరిరక్షణలో యువ న్యాయవాదుల బాధ్యతలపై విద్యార్థులకు సూచనలు అందించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శేషగిరిరావు మాట్లాడుతూ రాజ్యాంగ అవగాహన ప్రతి పౌరుడికి అవసరమని విద్యార్థులు న్యాయ విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రావ్య, ప్రిన్సిపాల్ వీర బ్రహ్మం తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేడుకగా సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు లాలుపురం జాతీయ రహదారి సమీపంలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ వేడుక బుధవారం ఘనంగా జరిగింది. సుబ్రహ్మణ్యస్వామి షష్టి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివార్లకు ఆలయ ప్రధాన అర్చకులు ఫణి శంకర్ శాస్త్రి ఘనంగా అలంకారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.





## నేడు మాచర్ల ఇన్నర్ బైపాస్ రోడ్డుకు భూమిపూజ

**– ముఖ్య అతిథులుగా ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి**

**మాచర్ల మేజర్ న్యూస్:** కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల సంస్థ నిధులతో మచర్ల ఇన్నర్ బైపాస్ రోడ్డు పనులకు రాయవరం జంక్షన్ లో గురువారం భూమిపూజ జరగనున్నది. ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై.., ఈ విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం స్థానిక వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రసంగిస్తారని శాసన సభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో బుధవారం పేర్కొంది.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి: మాల మహానాడు

**మాచర్ల మేజర్ న్యూస్:** విజయపురిసౌత్లో 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం మాల మహానాడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడిందన్నారు.స్వతంత్ర భారత దేశానికి ప్రపంచంలోనే అత్యుత్తమ, సర్వసత్తాక రాజ్యాంగాన్ని ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించారన్నారు. అలాంటి మహానుభావుని అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను నెరవేర్చే విధంగా అంబేద్కర్ వారసులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో స్థానిక మాల మహానాడు అధ్యక్షులు చింతమళ్ళ యాకోబు, ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి విజయ్, వైస్ ప్రెసిడెంట్ చింతమళ్ల చెన్నయ్య, సెక్రటరీ రుద్రపాటి ధనుంజయ్,అందె రాంబాబు, సంఘం పెద్దలు రవికుమార్, వేములకొండ, చినబాబు, రాజబాబు, రాంప్రసాద్, సాతులూరి హరీష్, అందుగుల అశోక్, దార్ల నరసింహారావు, దార్ల రంజిత్ పలువురు పాల్గొన్నారు.



## పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ

**– రూ 3 లక్షల విలువైన ఫోన్లను యజమానులకు అందజేత.**

**– పోలీసు సిబ్బందిని అభినందించిన డీఎస్పీ హనుమంతరావు**



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** చోరీకి గురైన, పోయిన రూ 3. లక్షల విలువైన 21 సెల్ ఫోన్ లను సాంకేతిక సహకారంతో సేకరించి బాధితులకు అందిస్తున్నామని డిఎస్పి మేదరమెట్ల హనుమంతరావు పేర్కొన్నారు. బుధవారం వివిధ ప్రాంతాల నుంచి స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్లతో లబ్ధిదారులను పిలిపించి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ సి ఐ నాగమల్లేశ్వరరావు, సిబ్బంది సహాయంతో మొబైల్స్ యొక్క లొకేషన్స్ ట్రేస్ చేసి 21 మొబైల్ ఫోన్స్ ని రికవరీ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా మొబైల్ ఫోన్ కనుక దొంగిలించబడిన లేదా పోయిన సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రిజిస్టర్ చేసుకోవడం ద్వారా పోయిన మొబైల్ ను తిరిగి రికవరీ చేసే అవకాశం ఉందన్నారు. అనంతరం సెల్ఫోన్లను బాధితులకు అందించారు.కావున అందరూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఈ పోర్టల్ ద్వారా రిజిస్టర్ చేసుకొని, మీ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే తగిన సమయంలో సెల్ ఫోను ను తీసుకువచ్చే అవకాశం ఉందన్నారు. సెల్ఫోన్లను సేకరించడంలో కృషిచేసిన పట్టణ సీఐ ఎం నాగమల్లేశ్వరరావు, సిబ్బంది శివశంకర్,రాజు, మహిళా పోలీసులు తిరుమల, నళిని, నందిని తదితరులను డిఎస్పి అభినందించారు.

# కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**– డి.ఎస్.పి. ఎం హనుమంతరావు**



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతి ఒక్కరూ ఫ్రెండ్లీ పోలీసు విధానం కలిగి ఉండాలని డి.ఎస్.పి మేదరమెట్ల హనుమంతరావు అన్నారు. బుధవారం వార్షిక తనిఖీ లో భాగంగా ముప్పాళ్ళ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. వార్షిక తనిఖీ లో భాగంగా స్టేషన్ లో పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులు, స్టేషన్ రికార్డులు, రిజిస్టర్లు, స్టేషనరీ, లాకప్ రూమ్, ఆస్తి పట్టికలు, కేసు ప్రాపర్టీ, స్టేషన్ ప్రాంగణం పర్యవేక్షణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ నిర్వహణ, రికార్డుల సంరక్షణ, పెండింగ్ కేసుల త్వరిత గతిన విచారణ, స్టేషన్ పరిసరాల్లో శుభ్రత వంటి కీలక అంశాలపై ఎస్ హెచ్ ఓకి సిబ్బందికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ..విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ,ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.ఈ తనిఖీ సందర్భంగా ఎస్ ఐ, పి అనిల్ కుమార్ , సత్తెనపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ , పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీస్ లు హాజరైనారు .

### పరారీలో ఉన్న ముద్దాయిల అరెస్టు

2019 కేసులోని పరారిలో ఉన్న %ూ%4 నుండి %ూ%11 ముద్దాయిలైన మాదల గ్రామానికి చెందిన షేక్ గుంటూరు చిన్న సైదా, షేక్ గుంటూరు పెద సైదా,షేక్ అబ్బూబకర్,షేక్ గుంటూరు బడేమియా, షేక్ గుంటూరు మస్తాన్ వలి,షేక్ మాబు సుభాని, షేక్ దుగ్గిన బుజ్జి,షేక్ గుంటూరు మాబు జాన్లను అను వారిని ఇరుకుపాలెం గ్రామ శివారులోని కొత్త బైపాస్ వద్ద రూరల్ సీఐ కిరణ్ ఎస్ ఐ అనిల్ వారిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి ఒక వేట కొడవలి మరియు నాలుగు కర్రలు స్వాధీనం పరచుకోవడమైనది. ముద్దాయిలని చాకచక్యంగా పట్టుకోవటంలో ప్రతిభ కనబరచిన సత్తెనపల్లి రూరల్ సర్కిల్ సి.ఐ పి. కిరణ్ , ముప్పాళ్ళ ఎస్.ఐ పి.అనిల్ కుమార్ లను సిబ్బందిని డి.ఎస్.పి ఎం.హనుమంతరావు అభినందించారు.

## సుబ్బారావు కుటుంబాన్ని పరామర్శించిన టి.టి.డి. బోర్డు మెంబర్



**మాచవరం, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామంలో పచ్చిపాల సుబ్బారావు తండ్రి పచ్చిపాల సోమయ్య అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన టి. టి. డి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి , ఆయన వెంట పిన్నెల్లి మాజీ సర్పంచ్ చింతపల్లి జానీ భాష, దస్తగిరి, టిడిపి సీనియర్ నాయకులు యరవవెద రామిరెడ్డి,తదితరులు ఉన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

**- నగరపాలక సంస్థ కమిషనర్ అలీం బాషా**   **- నవులూరులో విస్తృత పర్యటన**




**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించనునున్నట్లు కమిషనర్ అలీం బాషా తెలిపారు. బుధవారం ఆయన నగరపాలక సంస్థ పరిధి నవులూరులో అసిస్టెంట్ కమిషనర్ పి శ్రీనివాసరావు తో కలసి విస్తృతంగా పర్యటించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించడమే కాకుండా మరింత మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. తాగునీరు, డ్రైనేజి వంటి మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. టిడ్కో గృహ సముదాయం పక్కనే ఉన్న పల్లపు ప్రాంతంలో వర్షం నీరు నిలిచి ఉన్న ప్రాంతాన్ని వారు పరిశీలించారు. వర్షపునీరు నిలువకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. టిడ్కో గృహ సముదాయంలో ఎక్కడా చెత్త, చెదారం కనిపించడానికి వీలు లేదని, ప్రతి రోజూ పారిశుధ్య చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

**టిడ్కో లో అంగన్ వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయించాలి...**
నవులూరు టిడ్కో గృహ సముదాయంలో అంగన్ వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయించాలని స్థానిక మహిళలు కమిషనర్ అలీం బాషా దృష్టికి తీసుకొచ్చారు. టిడ్కో గృహ సముదాయంలో దాదాపు 650కు పైగా కుటుంబాలు నివశిస్తున్నాయని, దీంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం కోసం పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీలైనంత త్వరలోనే టిడ్కో గృహ సముదాయంలో అంగన్ వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయిస్తామని కమిషనర్ అలీం బాషా హామీ ఇచ్చారు.

**నవులూరు టిడ్కోలో మందుబాబుల ఆగడాలపై చర్యలు తీసుకోవాలి...**
నవులూరు టిట్కో గృహ సముదాయంలో మందుబాబుల ఆగడాలు రోజురోజుకు శృతి మించి పోతున్నాయని, గృహ సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన శుద్ధజల జలకేంద్రం అద్దాలను సైతం మందుబాబులు ధ్వంసం చేశారని పలువురు మహిళలు కమిషనర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి 9గంటల నుంచి అర్ధరాత్రి వరకూ మందు బాబులు మద్యం మత్తులో మహిళల పట్ల సైతం అనుచితంగా ప్రవర్తిస్తున్నారని వాపోయారు. టిడ్కో గృహ సముదాయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడంతో పాటు ప్రతి రోజూ



రాత్రి వేళలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మందుబాబుల ఆగడాలపై మంత్రి నారా లోకేష్ దృష్టికి కూడా తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. స్పందించిన కమిషనర్ మందుబాబుల ఆగడాలను అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**తాగునీటి ఇబ్బందులు పరిష్కరించాలి...**
నవులూరు యాదవుల బజారులో నివశించే తాము తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఓ వృద్ధురాలు కమిషనర్ అలీంబాషాను కలిసి విన్నవించింది. సామర్థ్యానికి మించి తాగునీటి కనెక్షన్ లు ఉండటం కారణంగానే నవులూరులో అన్ని వీధులకు తాగునీరు సక్రమంగా సరఫరా అవడం లేదని స్థానికులు కొందరు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. నవులూరులో తాగునీటి సమస్య కు కారణమేమిటనేది పరిశీలించి తనకు రెండు, మూడు రోజుల్లో నివేదిక అందజేయాలని కమిషనర్ అలీం బాషా సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం కమిషనర్ డ్రైనేజి పూడికతీత పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నూటికి నూరుశాతం పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం ఎంఎస్ కాలనీని సందర్శించిన కమిషనర్ డ్రైనేజి లను, రహదారులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, శానిటరీ సెక్రటరీ షాహిదా సుల్తానా, ఎమ్యునిటీ సెక్రటరీ ముస్తాక్, శానిటరీ సూపర్ వైజర్ గోపాల కృష్ణ, స్థానిక నేతలు రుద్రు కోటేశ్వరరావు, కొల్లి వెంకటరామయ్య, శ్రీనివాస రావు, తోట శ్రీను, బత్తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఆక్రమణలను తొలగించాలి...**
మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నవులూరులో ఆక్రమణలకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని, రహదారులను సైతం ఆక్రమించి అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని పలువురు స్థానికులు కమిషనర్ అలీంబాషా దృష్టికి తీసుకొచ్చారు. గృహ యజమానులు రహదారులను సైతం ఆక్రమించి ర్యాంపులు నిర్మించుకోవడంతో రాకపోకలకు తోటి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. రహదారుల ఆక్రమణలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీనిచ్చారు.

## రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించాలి

**ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు**



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క భారతీయుడు రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించిన నాడే, నవంబర్-26 రాజ్యాంగ దినోత్సవ వేడుకలను అర్ధవంతంగా జయప్రదం చేసినట్లు అవుతుందని, ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. ఆనాటి రాజ్యాంగ సభకు రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షులు-ప్రపంచ మేధావి - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని సమర్పించిన ఈ రోజును పురస్కరించుకొని, స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో పలువురు బీసీ నాయకులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేసన మాట్లాడుతూ అనేక దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి 2 సంవత్సరముల 11 నెలల 18 రోజులు శ్రమించి, ప్రపంచంలోనే అతిపెద్ద అత్యుత్తమ లిఖిత రాజ్యాంగాన్ని అంబేద్కర్ దేశానికందించారన్నారు. స్వేచ్ఛ - స్వాతంత్ర్యం - సమానత్వం - సౌభ్రాతృత్వాలతో భారత్ అలరారేలా రాజ్యాంగం రూపొందించబడిందన్నారు. దేశ ప్రజలందరికీ ప్రాథమిక హక్కులతో పాటు నిర్వర్తించాల్సిన విధులను,దేశాభివృద్ధికి సూచికలుగా పాలకులు నెరవేర్చాల్సిన ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో వారు పొందుపరిచారన్నారు. జాతీయ సమైక్యత-సమగ్రతలకు ప్రతీకగా రాజ్యాంగం రూపొందించబడిందన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రజాస్వామిక గణతంత్ర దేశంగా ఈనాడు భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందంటే అందుకు కారణం భారత అత్యుత్తమ రాజ్యాంగమేనన్నారు. అట్టి రాజ్యాంగానికి ముఖ్యంగా సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేలా, ఇటీవల కొనసాగుతున్న కొన్ని పరిణామాలు దేశ ప్రజల్ని ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. అందుకే ప్రతి ఒక్క భారతీయుడు రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించి, ఆనాటి రాజ్యాంగ సభ సభ్యుల ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల్ని-లక్ష్యాల్ని నెరవేర్చేందుకు, ఈరోజు దేశ ప్రజలందరూ ప్రతిన బూనాలని శంకరరావు పిలుపునిచ్చారు. ఇంకా ఈ వేడుకలలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, బీసీ రాష్ట్ర నాయకులు రామకృష్ణ, గుంటూరు జిల్లా మహిళా కన్వీనర్ కాగితాల స్వాతి, మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరువీధుల కిరణ్, ధనుంజయ్, జయలక్ష్మి పలువురు బీసీ నాయకులు పాల్గొని, అంబేద్కర్ కు ఘన నివాళులర్పించారు.

## మల్లవల్లి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలి

**- గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆకృత్యాలకు బలి అయిపోయామంటూ రైతుల ఆవేదన**
**- జనవాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేత**
**- ఆపై జనసేన రాష్ట్ర కార్యాలయం ఎదుట ఆందోళన**

**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఇండస్ట్రియల్ కారిడార్ నిమిత్తం ఏపీఐఐసీ స్వాధీనం చేసుకున్న తమ సాగు భూములకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ కృష్ణాజిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి రైతులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ను కోరారు. మంగళవారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద జరిగిన జనవాణి కార్యక్రమంలో వారు పార్టీ నేతలను కలిసి వినతి పత్రం అందజేశారు. అయితే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను తాము స్వయంగా కలిసేందుకు ప్రయత్నించగా భద్రతా కారణాల వల్ల వీలుపడలేదు. దీంతో అదే రోజు రాత్రి రైతులు జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... పూర్వార్జితం ద్వారా సంక్రమించిన భూముల్లో పామాయిల్, మామిడి, కంది, మినుము, ఉలవ పంటలు సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటు న్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో 2016లో మల్లవల్లి లోని ఆర్.ఎస్.11 లోని వ్యవసాయ భూములను ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ కారిడార్ నిమిత్తం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే కొంతమంది రైతులకు మాత్రమే నష్టపరిహారం మంజూరు చేసి మరి కొందరికి నష్టపరిహారం ఇవ్వలేదని వాపోయారు. పైగా మాపై హత్యా ప్రయత్నం తదితర సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అక్రమంగా అనేకమార్లు జైళ్ళకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సహకరించిన సామాజిక కార్యకర్తలపై సైతం పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. ప్రభుత్వ జీవో నెంబర్ 450 ప్రకారం రైతులు నష్టపరిహారం పొందాల్సి ఉందన్నారు. రైతులకు నష్టపరిహారం రాకుండా క్రూరమైన దారుణానికి మూల కారకులు గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అని బాధిత రైతులు ఆరోపించారు. ఆయన ఆకృత్యాల కారణంగా తాము బలి అయిపోయామన్నారు. మాజీ ఎమ్మెల్యే వంశీ బినామీలను సృష్టించి మోసం చేసి మా డబ్బులను దొంగిలించి మా పొట్టలు కొట్టి మమ్ములను రోడ్డు పాలు చేశారని ధ్వజమెత్తారు. గత ఎనిమిదేళ్లుగా వందలసార్లు న్యాయం కోసం వెళితే ఘోరమైన అన్యాయం చేశారన్నారు. నష్టపరిహారం చెల్లించాలని మా భూముల్లో నిరాహార దీక్ష చేస్తుండగా వారి అనుచరులతో బెదిరించి దౌర్జన్యం చేసి కనీసం వృద్ధులని కూడా కనికరించకుండా నిస్సహాయులైన మాపై 144 సెక్షన్ విధించి మర్డర్ కేసులు నమోదు చేసి తీవ్రంగా కొట్టి పలు రకాల కేసుల్లో అక్రమంగా జైళ్లకు పంపించి మాకు నరకాన్ని చూపించారని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, అటవీ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్పందించి తమకు నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. కాగా రేపు ఉదయం 10 గంటలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమకు అపాయింట్మెంట్ ఇచ్చినట్లు బాధిత రైతులు తెలిపారు.

## ప్రపంచంలోనే భారతదేశ రాజ్యాంగం అత్యుతమైనది

**జిల్లాల పునర్విభజనలో తెనాలికి మొండిచేయి - కాంగ్రెస్ పార్టీ తెనాలి ఇంచార్జ్ డాక్టర్ సాంబశివుడు**



**తెనాలి మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే భారతదేశ రాజ్యాంగం అత్యుత్తమమైనదని కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చందు సాంబశివుడు పేర్కొన్నారు. భారతదేశ రాజ్యంగ దినోత్సవ వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సామాజిక, ఆర్థిక, రాజకీయ వంటి రంగాల్లో రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛ కల్పించారన్నారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తోందన్నారు. ఇందిరా గాంధీ దేశ ప్రధానిగా ఉపనిచేస్తున్న సమయంలో రాజ్యాంగంలో సవరణ చేసి దేశప్రజలకు గొప్ప వరం ప్రసాదించిందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ తో పాటు నాటి దేశ ప్రధాని నెహ్రూ, రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ లను ప్రజలు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాల పునర్విభజనలో ప్రజల అభిప్రాయాలను, సౌకర్యాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల రాష్ట్రం జరిగిన జిల్లాల పునర్విభజనలో తెనాలి ప్రాంత ప్రజలకు మరోసారి మొండిచేయి చూపారన్నారు. తెనాలికి మూడు కిలోమీటర్ల దూరంలో చినపరిమి, నాలుగు కిలోమీటర్ల దూరంలో జంపని, తొమ్మిది కిలోమీటర్ల దూరంలో చదలవాడ గ్రామాలు ఉన్నాయన్నారు. వీటితో పాటు లంక ప్రాంతాలు తెనాలి ప్రాంతానికి సమీపంలో ఉన్నాయని అన్నారు. అయితే ఆయా గ్రామాలు చుండూరు, వేమూరు, కొల్లూరు మండలాల ప్రజలు బాపట్ల రెవెన్యూ డివిజన్ కు వెళ్ళలేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆయా మండలాలను తెనాలి రెవెన్యూ డివిజన్ లో కలిపితే ప్రజలకు మేలుచేకూరేదన్నారు. దీనిపై ఆయా ప్రాంత ప్రజలు ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. జిల్లాల పునర్విభజనలో ప్రజల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో తెనాలి టౌన్ ప్రెసిడెంట్ పొన్నూరు నాగ సూర్య శేశి ధర్, తెనాలి టౌన్ ఉపాధ్యక్షుడు గుర్రపు ద్వారక శ్రీనివాస్, శివకుమార్, స్టీవెన్ బాబు, కోటేశ్వరావు, అఖిల్, శ్రీను, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## సీకే జూనియర్ కళాశాలలో 'రోటరీ' సర్వీసు ప్రాజెక్టు

**- రూ.40వేల వ్యయంతో గ్రీన్ బోర్డుల ఏర్పాటు**

**మంగళగిరి మేజర్ న్యూస్ :** రోటరీ ఇంటర్నేషనల్ ఏడు ప్రాధాన్యత అంశాల్లో ఒకటైన ఎడ్యుకేషన్, లిటరసీలోభాగంగా మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సీకే జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థుల కోసం ఆధునాతన, సౌకర్యవంతమైన గ్రీన్ బోర్డులను అందించింది. ఈ మేరకు బుధవారం ఉదయం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కళాశాలలో ఏర్పాటుచేసిన గ్రీన్ బోర్డులను లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు ప్రెగడ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పీడీజీ అన్నె రత్నప్రభాకర్, పీడీజీ ఎస్.రవి (కర్నాటక), కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గంజి చిరంజీవి, డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ ఇసునూరి చంద్రమోహన్, రోటరీ క్లబ్ కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, కోశాధికారి కేవీఎస్ ప్రకాశరావు, సర్వీసు ప్రాజెక్టు



డైరెక్టర్ చనుమోలు గోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అత్తోట రతన్ బాబు, రొటేరియన్లు కాపరౌతు సుందరయ్య, వడ్లమూడి శ్రీనివాసరావు, తుల్లిమిల్లి రామకృష్ణ, జొన్నాదుల బిక్షారావు, రావెల శ్రీనివాసరావు, కె.శివరామరాజు, అధ్యాపక బృందం, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. సుమారు రూ.40 వేల వ్యయంతో చేపట్టిన ఈ సర్వీసు ప్రాజెక్టుద్వారా అధునాతన, సౌకర్యవంతమైన గ్రీన్ బోర్డుల ఏర్పాటుతో కళాశాలలోని సుమారు 200 మంది విద్యార్థినీవిద్యార్థులకు లబ్ధిచేకూరుతుంది. మంగళగిరి రోటరీ క్లబ్ చేపట్టిన ఈ సర్వీసు ప్రాజెక్టు ద్వారా తమ కళాశాలలో గ్రీన్ బోర్డులను ఏర్పాటుచేసినందుకుగాను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం ధన్యవాదాలు తెలిపింది.

## కార్మిక వర్గానికి నష్టం కలిగించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

- అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి నష్టం కలిగించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. బుధవారం రాత్రి మంగళగిరి సిపిఎం కార్యాలయంలో మంగళగిరి సిపిఎం పట్టణ కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ అధ్యక్ష వహించారు. రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మిక హక్కులను హరించే విధంగా ఉందని అన్నారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిచిన తర్వాత ప్రధాని మోడీ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం ఉందని అన్నారు. లేబర్ కోడ్స్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు మంత్రి నారా లోకేష్ ఇచ్చినా హామీ మేరకు ఇల్లు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. 20,000 మందికి ఇవ్వవలసి ఉండగా కేవలం 3000 మందికి మాత్రమే పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే విధంగా పని గంటలను 13 గంటలు పెంచడాన్ని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం కన్నా దూకుడుగా ప్రజా వ్యతిరేక విధానాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకు వెళుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఆధ్యాత్మిక భావజాలాన్ని పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పిల్లలమర్రి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు టి శ్రీరాములు, ఎం నాగేశ్వరావు, జే బ్రాహ్మణి, ఎం చంద్రారావు, కే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కాల్వలో గుర్తుతెలియని మృతదేహం



**తెనాలి మేజర్ న్యూస్ :** నిజాంపట్నం కాల్వలో గుర్తు తెలియని సుమారు 60 ఏళ్ల వద్దురాలి మతదేహం బుధవారం కొట్టుకొచ్చింది. ఇక్కడి ఆంధ్రా బ్రిడ్జి వద్ద కాల్వలో కొమ్మలకు తగిలి ఆగిపోయింది. త్రీ టౌన్ పోలీసలు మతదేహాన్ని బయటకు తీయించి తెనాలి వైద్యశాల మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 9440796274 నంబరులో సంప్రదించాలన్నారు.

## డ్వాక్రా గ్రూపులో అవకతవకలపై ఫిర్యాదు

**తెనాలి మేజర్ న్యూస్ :** డ్వాక్రా గ్రూపుకు సంబంధించి బ్యాంకులో నెల నెలా చెల్లించాల్సిన నగదు పూర్తిగా జమ కాకపోవడం, సుమారు రూ. 8 లక్షలపై అవకతవకలు జరగడంపై బాధితులు పోలీసులను ఆశ్రయించారు. పట్టణంలోని నందులపేట కవిరాజ పార్కు ప్రాంతంలోని ఓ డ్వాక్రా గ్రూపుకు మూడేళ్లగా క్రితం రూ. 15 లక్షల రుణం మంజూరైంది. సభ్యులందరూ ప్రతి నెల క్రమం తప్పకుండ 36 నెలల పాటు వాయిదాలు చెల్లించుకుంటూ వచ్చారు. అక్టోబర తో గడువు ముగియడంతో పొదుపు మొత్తం గురించి వాకబు చేయగా బ్యాంకుకు ఇంకా రూ. 8 లక్షలు చెల్లించాల్సి ఉందని సభ్యులకు తెలిసింది. దీంతో అవాక్కైన వారు జిల్లా కలెక్టరుకు, డీఎస్పీకి, సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం దీనిపై టూ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు విచారిస్తున్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనబెట్టి రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

- దళిత వర్గాల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తాం పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్
- కూటమి ప్రభుత్వం దళిత వర్గాలపై కేసులు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ బాబు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నేతృత్వంలో పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లో స్థానిక గడియార స్తంభం సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కొమ్ము చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించడం



సంతోషకరమైన విషయం అని భారత రాజ్యాంగం అంటే గుర్తొచ్చేది అంబేద్కర్ అని దళితులకు బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ కల్పించారని నేడు దళితులు నడిరోడ్డు మీద నిలబడి మాట్లాడగలుగుతున్నా రంటే అది అంబేద్కర్ రాజ్యాంగం చలవేనని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ దళిత వర్గాల పై కేసులు పెడుతూ అనేక రకాలుగా బాధిస్తున్నారని భవిష్యత్తులో జగనన్న ఆదేశాల మేరకు దళిత వర్గాల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలియజేశారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కందుల ఎజ్రా మాట్లాడుతూ భారత రాజ్యాంగ



డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా అంబేద్కర్ సేవలందించారని పేద వర్గం లో పుట్టి అనేక అవమానా లు ఎదుర్కొని అత్యున్నత స్థానానికి ఎదిగి భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని ఆయన రాసిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా కొన్నిఆడిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో ఆయన భావజాలం తో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వములో పేదల కు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని తెలియజేశారు. జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుజాత పాల్ మాట్లాడుతూ అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాలలో ఉన్న అన్ని కులాలకు చేయూతనిచ్చేలా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని అయినప్పటికీ ఈ ప్రస్తుత ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో అమలు చేయకుండా అవమానిస్తూ అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతు న్నారని అటువంటి వారిని రాబోయే రోజుల్లో తగిన విధంగా బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరీముల్లా గారు మాట్లాడుతూ 76వ రాజ్యాంగ ఆమోద దినోత్సవం చాలా సంతోషంగా ఉందని అంబేద్కర్ లేనిదే భారత రాజ్యాంగ వ్యవస్థ లేదని రాజ్యాంగంలో అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానాన్ని కల్పించి ఈ దేశ పాలకులకు దిశా నిర్దేశాన్ని చేశారని బడుగు బలహీనవర్గాలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ ఆస్తులను ఉన్నత వర్గాలకు అప్పచెప్పుతూ ఈ కూటమి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి పాలపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలోని అనేక దేశాలు భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుంటున్నారంటే అది ఈ రాజ్యాంగం రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్పతనమేనని ఈ రాష్ట్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఎవరైనా అమలుపరచారంటే అది ఒక్క వైఎస్ రాజశేఖర్ రెడ్డి నని ఆయన బడుగు బలహీన వర్గాలకు విద్య ఆర్థిక రాజకీయ వ్యవస్థలలో సముచిత స్థానాన్ని కల్పించా రని ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అదే స్ఫూర్తిని కొనసాగించారని తెలియజేశారు. సామాజిక సేవకులు ఈదర గోపీచంద్ మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన ముఖ్య ఉద్దేశంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారని కానీ నేటికి కూడా దళితులపై దాడులు, అత్యాచారాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయని, కూటమి ప్రభుత్వం బాబా సాహెబ్ అంబేద్కర్ కి సరైన గౌరవం ఇవ్వడం లేదని ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వ పెద్దలు అంబేద్కర్ సామాజి క మహా శిల్పాన్ని సందర్శించకుండా ఆయనను అవమానించే చర్యలకు పాల్పడటం బాధాకరమైన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అచ్చి శివకోటి, రొంపిచర్ల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండాల వెంకటేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గంటనపాటి గాబ్రియల్, కోటా చినబాబు, మైలేరి మార్క్, పి విజయకుమార్, భూదాల కళ్యాణ్, చందు, కే ప్రసాద్, నేలటూరి సురేష్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవితాంతం మంత్రి నారా లోకేష్‌కు రుణపడి ఉంటా

-ఏపీఐఐసీ డైరెక్టర్ కని కళ్ల చిరంజీవి

**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ గా కని కళ్ల చిరంజీవి బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. తొలుత మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించి మీడియాతో కనికళ్ళ మాట్లాడారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పదవికి ఎదగడానికి పూర్తి కారణం మంత్రి నారా లోకేష్ అని వెల్లడించారు. ఆత్మకూరు గ్రామ పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్న తనకు ఈ స్థాయి గౌరవం దక్కడం లోకేష్ ఆశీర్వాదమేనని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ కి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. తనపై చూపిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.అభివృద్ధి లక్ష్యాలు సాధించడంలో మంత్రి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో ముందుకు సాగుతానని, అందరికీ న్యాయం, పారదర్శకత, సేవే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.తన పేరు సమర్థించి, ఈ పదవికి అంగీకరించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా ఆత్మకూరు గ్రామంలో గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆత్మకూరు గ్రామం నుంచి ద్వారకా నగర్, గాలిగోపురం, అంబేద్కర్ సెంటర్, గౌతమ్ బుద్ధ రోడ్డు మీదగా ఏపీఐఐసీసీ భవనం వద్దకు భారీ ర్యాలీతో చేరుకున్నారు. ర్యాలీ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏపీఐఐసి బోర్డు డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన కనికళ్ల చిరంజీవికి మర్కెట్ యార్డ్ చైర్మన్ కిరణ్ చంద్ సత్కారం. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ బోర్డ్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కనికళ్ల చిరంజీవిని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాదల రమేష్ బాబు, జాలాది దానియేలు, యోమినేని సుధాకర్ బాబు, కట్టెపోగు రాజీవ్, తదితరులు ఉన్నారు.

